ANDHRA BHOOMI Phones: Editorial — 74003
SECUNDERABAD ANDHRA PRADESH Office — 72244

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఉదయం * * Regd. A-309

ఆంధ్రభూమి ప్రకటనరేట్లు

బ్లాక్‌లో 349 చెం.మీ. వరకు	చెం.మీ. 14	1-60
కాంట్రాక్టు 260 చెం.మీ. 12 నెలలకు	...	1-20
టెండర్లు, కోర్టు నోటీసులు చెం.మీ	...	2-40
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు చెం.మీ.	...	1-60

వివరాలకు
అడ్వర్‌టయిజ్‌మెంట్ మేనేజర్
"ఆంధ్రభూమి"
సికింద్రాబాద్ (ఆం. ప్ర.)

ఆంధ్రభూమి చందా రేట్లు

	ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
	రూ.	రూ.	రూ.
సంవత్సరానికి	33-00	38-00	40-00
అర్ధ సంవత్సరానికి	16-50	17-50	21-00
మూడు నెలలకు	8-25	9-25	11-00
ఒక నెలకు	2-75	—	—

సంపుటి 6: సంచిక 332 ★ సికింద్రాబాద్ 6-9-1966 మంగళవారం ★ 4 పేజీలు: 8 పైసలు

తుంగభద్ర ఎగువ కాల్వకు గండ్లు పెట్టినందుకు మైసూరుకు రాష్ట్రప్రభుత్వం తీవ్ర ఆక్షేపణ

జాయింట్ కంట్రోల్ బోర్డు అత్యవసర సమావేశం ఏర్పాటుకు అభ్యర్థన

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)
హైదరాబాద్, సెప్టెంబర్ 5

తుంగభద్ర ఎగువ కాలువకు అక్రమంగా గండ్లు పెట్టినందుకు రాష్ట్ర ప్రభుత్వం మైసూర్ ప్రభుత్వానికి తీవ్ర ఆక్షేపణ తెలుపబోతున్నది.

ఈ విషయాన్ని నేడిక్కడ వెల్లడిస్తూ ఒక అధికార ప్రతినిధి తుంగభద్ర ప్రాజెక్టు జాయింట్ కంట్రోల్ బోర్డు అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేయాలనికూడా కోరుతున్నట్టు చెప్పారు.

మైసూర్ ప్రాంతంలోని ఒక చెరువులో నీళ్ళు నింపుకోడానికిగాను తుంగభద్ర ఎగువ కాలువను ఎనిమిదిచోట్ల ప్రేల్చి గండ్లుపెట్టినట్టు తెలుస్తున్నది ఒక అధికారి కూడా ప్రేల్చేశారు.

పిల్లలమర్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, సెప్టెంబర్ 5

తుంగభద్ర ఎగువ కాలువకు మైసూర్ భూభాగంలో అనధికారికంగా గండ్లు పెట్టిన వారిపై చర్యతీసుకోనందుకు ఆంధ్రప్రదేశ్ మైసూరు ప్రభుత్వాలను రాష్ట్ర అసెంబ్లీలోని ప్రతిపక్ష నాయకుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు నేడు విమర్శించారు.

శ్రీ వెంకటేశ్వర్లు పత్రికా విలేఖరులతో ముచ్చటిస్తూ, ఆంధ్ర మైసూరు ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్మించిన ఈ కాలువకు, బళ్లారి జిల్లాలోని హోస్పేట్ కాలూకాలోమన్న జారోజి చెరువును నింపుకోవడం కోసం ఎనిమిది చోట్ల గండు పెట్టారని చెప్పారు.

ఈ కాలువకు కొందరు పెద్ద పెద్ద గండ్లు పెట్టారని ఆగస్టు 25వ తేదీన తెలుపగా శ్రీ వెంకటేశ్వర్లు రాష్ట్ర లెజిస్లేటివ్ అసెంబ్లీ కమిటీలోని ఇతర సభ్యులతో కలిసివెళ్ళి ఆగస్టు 31 సెప్టెంబర్ 1 & తేదీలలో తుంగభద్ర ప్రాజెక్టు హెడ్ వర్క్స్‌ను ఎగువ కాలువను చూసి వచ్చారు.

మైసూరు ప్రభుత్వం మద్దతుతోనే ఈ గండ్లు పెట్టడం జరిగిందని ఆరోపిస్తూ రాయలసీమలో చిరకాలంగా కరువుకు గురియవుతున్న ప్రాంతాలలో వీడుబడిన భూములకు నీటి పారుదల సౌకర్యాలు కల్పించాలనే ప్రత్యేకోద్దేశ్యంతో చాలా పెద్ద మొత్తంలో ధనం వ్యయంచేసి నిర్మించిన ఈ కాలువకు భద్రత చేకూర్చడానికి ఉభయ రాష్ట్రాల ప్రభుత్వాలు కలసి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

ఈ కాలువకు అనేకచోట్ల తివివమం కలిగింది. దీనికి గండి పెట్టడానికి డైనమైట్లను ఉపయోగించే ఘాతుక చర్యకు కూడా ఒడిగట్టారు. ఈ ఘాతుక చర్యల వల్ల అశ్వీదక్షుకూ, ఓవర్ బ్రిడ్జికీ కూడా నష్టం సంభవించింది. రామసాగర్ ప్రాంతంలో 50 మంది కాలువ వగైరాలకు గండిపెట్టారని పోలీసులకు తెలిసి కూడా ఈ కేసుల్లపై చర్య తీసుకోవడానికి వారు యత్నించలేదు అని శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు చెప్పారు

మైసూరు ప్రభుత్వానికి ఈ కాలువ మండి లభించవలసిన నీటి భాగాన్ని వారు ఏవిధంగా ఉపయోగించుకున్నా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అభ్యంతరం మేమీ ఉండకూడదు, కాని ఈ కాలువకు గండిపెట్టడానికి స్థానిక ప్రజలకు ప్రోత్సాహం ఇవ్వకుండా ఎవరో భాగం నీటిని వారు వినియోగించుకోవడానికి వీలుగా ఒక ఒప్పందాన్ని కుదుర్చుకోవడానికి ఉభయ రాష్ట్రాల ప్రభుత్వాలు ప్రయత్నించాలని ఆయన కోరారు.

ఇటువంటి ఘాతుకాలకు మద్దతు నిచ్చినందుకు మైసూరు ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీవ్ర ఆక్షేపణను తెలియజేసి ఉండవలసిందని ఇటువంటి అక్రమాలు ఇకముందు జరగకుండా మైసూరు ప్రభుత్వం మండి హామీని కోరాలని ఆయన చెప్పారు.

ఆగస్టు 25వ తేదీ ఈ కాలువను డి నమెంట్‌తో ప్రేల్చివట్టుఒక బెంగుళూరు దినపత్రికలో వచ్చిన వార్తను ఆయన చూపించారు. ఈ గండ్లకు సంబంధించిన కొన్ని ఫొటోలను కూడా ఆయన చూపించారు.

రాష్ట్రపతి 78వ జన్మదినోత్సవం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 (పి.టి.ఐ)

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ 78వ జన్మదినోత్సవం నేడు జరిగింది.

ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ ప్రభృతులు ఉదయమే రాష్ట్రపతికి శుభాకాంక్షలు తెలిపారు. అతరువాత త్రివిధ దళాధిపతులూ, మంత్రివర్గ సభ్యులూ రాష్ట్రపతికి తమ శుభాకాంక్షలు తెలిపారు.

దేశానికి మరి పెక్కుకాలం సేవ చేయడానికి వీలుగా రాష్ట్రపతి దీర్ఘాయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ పలు విదేశాధినేతలు శుభాకాంక్షలు పంపారు. దేశం నలుమూలలనుండీ కూడా శుభాకాంక్షలు చేరుతున్నాయి.

ఈ సందర్భంలో దేశవ్యాప్తంగా ఉపాధ్యాయుల దినోత్సవంకూడా జరుగుతున్నది.

విమానాశ్రయంలో సంస్కృతిశాఖ రాష్ట్రపతి రాధాకృష్ణన్, జపాన్ రాయబార మంత్రి చిత్రాన్ని విడుదల చేసింది.

స్వరణ్ సింగ్ లండన్‌కు పయనం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 (పి.టి.ఐ)

కామన్వెల్త్ ప్రధానుల సమావేశంలో భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహించడానికై విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడు విమానంలో లండన్‌కు బయలుదేరి వెళ్ళారు.

స్మిత్ ప్రభుత్వాన్ని తొలగించే బాధ్యత బిటిష్ ప్రభుత్వానిదే

రొడీషియాపై లండన్‌లో స్వరణ్ సింగ్ వివరణ: కామన్వెల్త్ సభ నేడే ప్రారంభం

లండన్, సెప్టెంబర్ 5 (పి.టి.ఐ)

రొడీషియా సమస్యపై భారతదేశం పైకి ఎక్కి పెక్కు అభిప్రాయాలు వెలిబుచ్చినట్టే భారతదేశం కూడా విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడు స్పష్టం చేశారు.

రొడీషియాలో శ్వేతజాతి అల్పసంఖ్యాకవర్గం అక్రమ పరిపాలనను అంత మొందించాలనీ, ఇయాన్ స్మిత్ ప్రభుత్వాన్ని తొలగించాలనే బాధ్యత బిటన్‌దేనని భారతదేశం కూడా విశ్వసిస్తున్నదని శ్రీ స్వరణ్ సింగ్ నేడు ఇక్కడ విమానాశ్రయంలో పత్రికా విలేకరులకు చెప్పారు.

రేపు ప్రారంభంకానున్న కామన్వెల్త్ దేశాల మహాసభలో పాల్గొనవున్న భారత ప్రతినిధి వర్గానికి శ్రీస్వరణ్ సింగ్ నాయకుడు.

గత సంవత్సరం రొడీషియా పైవిధించిన ఆర్థిక ఆంక్షలు ఉద్దేశించిన ఫలితాలను ఇవ్వలేదు కాబట్టి రేపటి మహాసభలో ఈ విషయంలో పటిష్టమైన చర్యలగురించి యోచించవలసి ఉన్నదని ఆయన అన్నారు.

ఇయాన్ స్మిత్ తిరుగుబాటు ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి అవసరమైతే బలప్రయోగానికి పూనుకోవడాన్ని భారతదేశం వ్యతిరేకించదని ఆయన అన్నారు. బిటన్ రేపటి ఒక బ్రిటిష్ విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ స్వరణ్ సింగ్ చెప్పారు.

కామన్వెల్త్ సమావేశంలో ఎదురయ్యే పెద్ద రొడీషియా సమస్యపై చర్చలో పాల్గొనడానికి తాను సిద్ధంగా ఉన్నట్టు బిటన్ నేడు ప్రకటించింది.

రొడీషియా సమస్యపై చర్చ జరిగే సమయంలో బ్రిటిష్ ప్రధానిఆధ్వర్యంలో పుండరసీ అధ్యక్షతనూ, ఒక ప్రత్యేక ఎక్స్‌పర్ట్ కమిటీలో నిర్మల్ సత్యరాజ్ పైకి అవలంబించే అనుకూలంగలదన్న ఆరోపణ (మిగతా శీర్షిక పేజీలో)

గంగానది వరదల వల్ల 5 లక్షల మంది ప్రజలకు నష్టం

ఢాకా, సెప్టెంబర్ 5 (ఎ.ఎఫ్.పి)

వరదల వీభత్సంవల్ల 5 లక్షల మంది నష్టానికి గురియైనవారని రంగాపూర్ లో ప్రాంతానికి నీరు లేదని పెక్కుమందికి ఆహారంకూడా చాలా కొద్దిగా మిగిలిందని తూర్పు పాకిస్తాన్ గవర్నర్ మోహమెన్ ఖాన్ నిన్నటి రోజున ఇక్కడ చెప్పారు.

ఆయన రంగాపూర్ ప్రాంతంలో పర్యటించి నిన్నటిరాత్రి తిరిగివచ్చారు

వరదల ముప్పుకు గురియైన ప్రాంతాలనుండి దాదాపు 10 వేలమంది ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చి, పాఠశాలా భవనాలలో నివాస సౌకర్యాలు కల్పించారని ఆయన చెప్పారు.

నారాయణ్‌గంజ్ వద్ద 250,000 యకరాల భూమిలో పరిస్థితులు నీట మునకకు గురియైనట్టు లోతు ప్రాంతంలో పైరులలో శాతం భూములకు నష్టం వాటిల్లినట్టు వార్తలు చేరాయని రేడియో పాకిస్తాన్ ప్రకటించింది

గంగానది వరదనీటి ప్రమాణం తగ్గినప్పటికీ రోడ్డు పొలాలు ఇంకా బురదతో నిండి ఉన్నాయి.

తీవ్రరూపం దాల్చిన ఢిల్లీ విద్యార్థుల సమ్మె

యూనివర్సిటీ ఆవరణలో బస్సు తగులబెట్టిన సంఘటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 (యు.ఎన్.ఐ)

సెప్టెంబరు 3న విద్యాశాఖ మంత్రి నివాస గృహం ఎదుట విద్యార్థులపై జరిగిన లాఠీచార్జికి నిరసనగా యూనివర్సిటీ విద్యార్థులు ప్రారంభించిన సమ్మె నేడు తీవ్రరూపం దాల్చింది యూనివర్సిటీ ఆవరణలో ఢిల్లీ రవాణా సంస్థకు చెందిన ఒక బస్సుకు నిప్పంటించారు. అయితే ఈ పనిచేసింది విద్యార్థులా మరెవరైనా అనేది ఇంకా ఇదమిద్ధంగా తేలలేదు ప్రత్యక్షంగా చూసిన కొందరు విద్యార్థులే ఈ పని చేశారంటున్నారు విద్యార్థులు దాదాపు వెడుతున్న బస్సును ఆపారని, ప్రయాణీకులను దిగమన్నారని బస్సులో నుండే డీజిల్ అయిల్ తీసి బస్సు సీట్లమీద చల్లి నిప్పుపెట్టారని చెప్పారు.

రోజంతా జరిగిన లాఠీచార్జీలు, మూసివేసారు. వేలాదిమంది విద్యార్థులు వార్డులోటాస్ట్‌లలో నివాసాలు చేస్తూ వైస్ చాన్సెలర్, శ్రీ సి. డి దేశ్‌ముఖ్ నివాస గృహం ముందరికి మొదటిరోజు సమర్పించడానికి చేరుకున్నారు.

నాగార్జునసాగర్‌ను చేపట్టాలని కేంద్రం యోచన

ఈలోగా పని ఆగకుండా ఉండటానికి అదనపు నిధుల సర్దుబాటు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 (యు.ఎన్.ఐ పి.టి.ఐ)

నాగార్జునసాగర్ ప్రాజెక్టును చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా యోచిస్తున్నది. ఈ లోగా ఈ ప్రాజెక్టు నిర్మాణం పనివేగాన్ని హెచ్చించడానికి ఎక్కువ నిధులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అందుబాటు చేస్తుంది.

ఈ సమాచారం కేంద్ర ఆహార మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు రాష్ట్ర ఎం.పి.లు కొందరితో రాష్ట్రంలోని ఆహార పరిస్థితిపై జరిపిన చర్చ సమయంలో తెలిపారు.

పూర్తయిన తర్వాత నాగార్జునసాగర్ ప్రాజెక్టువల్ల 15 లక్షల టన్నుల అదనపు దిగుబడి సాధ్యం అంటే నాగార్జునసాగర్ నిర్మాణం ఒక్కటే పూర్తయితే దేశంలోని దిగుమతి తగ్గించుకోవలసిన అవసరం ఉండదు. సరికదా మిగులు కూడా ఏర్పడుతుంది.

కొలిశాస్త్రీయమం ప్రకారం ఈ ప్రాజెక్టు 1967 కల్లా పూర్తి కావలసి వచ్చి నిధుల కొరతవల్ల పని మందగించినది. కాలాన్నుసరించి ప్రకారం 1970 నాటికి దీని నిర్మాణం పూర్తికావచ్చు.

ఇది ఇలా ఉండగా రాష్ట్రానికి చెందిన 22 మంది ఎం.పి.లు నేడు కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ ఫఖ్రుద్దీన్ అలీఅహమద్‌ను కలుసుకొని ఒక విజ్ఞాపన పత్రం సమర్పించారు. దీనిలో నిధులకొరతవల్ల ప్రాజెక్టునిర్మాణం పని ప్రారంభించి పోయిందని అయిన దృష్టికి తెల్పారు.

ప్రాజెక్టుపని దెబ్బతినకుండా చూడగలమని ఆయన హామీ ఇచ్చారు.

శ్రీమతి అన్నపూర్ణాదేవి, శ్రీయుతులు ఎమ్.ఎస్ మూర్తి, శ్రీ కె విరమబాధరెడ్డి, ఉప్పూనూరి అలిఖాన్‌లతో కూడా కొన్ని ఈ ప్రతినిధివర్గం నిన్న పానింగ్ మంత్రి శ్రీ అశోక్ మెహతాకు ఇలాటి విజ్ఞాపన పత్రమే సమర్పించారు.

పోలీసు స్టేషన్లకు అందిన ఫిర్యాదులకు రసీదులివ్వాలని ఉత్తర్వు

హైదరాబాద్, సెప్టెంబర్ 5 (యు.ఎన్.ఐ)

దర్యాప్తు జరపాలనికోరుతూ పోలీసు స్టేషన్లకు సమర్పించే ఫిర్యాదు లన్నిటికీ అవి తమకు అందినట్టు రసీదులు ఇవ్వాలని ఉత్తర్వులు జారీచేశామని హోమ్ వ్యవహారాల మంత్రి శ్రీ మీర్ అహమద్ అలీఖాన్ నేడిక్కడ చెప్పారు.

ఫిర్యాదులను నమోదుచేయక పోవడాన్ని అరికట్టడానికి ఈ చర్య తీసుకొన్నామని ఆయన చెప్పారు.

రాష్ట్రంలో నేరాల పరిస్థితి గత రెండు సంవత్సరాలలో చాలావరకు మెరుగుపడిందని మంత్రి చెప్పారు. చర్య తీసుకోవడం అవసరమైన నేరాల సంఖ్య 1964 లో 82 వేలు ఉండగా 1965 లో 24 వేలకు తగ్గిపోయిందనీ, ఈ సంవత్సరం విటి సంఖ్య మరింత తగ్గిందనీ ఆయన చెప్పారు.

ఢిల్లీ గవర్నర్‌గా శ్రీ ఎ. ఎస్. రూ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5

రాష్ట్రపతి ఢిల్లీ లెఫ్టినెంటు గవర్నరుగా శ్రీ ఎ. ఎస్. రూ నియమించినట్లు నేడు రాష్ట్రపతి భవనం నుంచి వెలువడిన ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

పాక్ సైన్యాల మోహరింపుపై మిత్రరాజ్యాలకు ప్రధాని లేఖలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 (పి.టి.ఐ)

కశ్మీరుపై పాకిస్తాన్ సేనల మోహరింపువల్ల సర్వత్ర తీవ్రపరిస్థితి పెక్కు మిత్రరాజ్యాల దృష్టికి తెస్తూ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ లేఖలు వ్రాశారని నేడిక్కడ తెలిసింది

ఇటువంటి లేఖ పోకదానిని భారత రాయబారి శ్రీ ఆజాదుద్దీన్ ప్రెసిడెంట్ జాన్సన్‌కు అందజేశారు.

అలెగ్జాండ్రియాలో ఆరువారాల విశ్రాంతి అనంతరం నేడిక్కడికి తిరిగి వచ్చిన వెంటనే జాన్సన్ భారత రాయబారితో తమభవనంలో సమావేశం జరిపారు.

వచ్చేవారంలో ఢిల్లీలో జరుగనున్న అలీనరాజ్యాల శిఖరాగ్రసభ వ్యవహారాల గురించికూడా వారుచర్చించారు.

మైసూరు- మహారాష్ట్ర సరిహద్దు వివాదం

కమీషన్ పరిశీలనాంశాలపై ముఖ్యమంత్రుల మధ్య అంగీకారం కుదరని స్థితి

బాగల్‌కోట్, సెప్టెంబర్ 5 (పిటిఐ)

మహారాష్ట్ర-మైసూర్ సరిహద్దు వివాదాన్ని పరిశీలించడానికి నియమించబడిన మహాజన్ కమీషన్ పరిశీలనాంశాలపై ఉభయ రాష్ట్రాలముఖ్యమంత్రులు రెండవ పర్యాయంగా నేడిక్కడ జరిపిన చర్చలలో ఒక అంగీకారానికి రాలేకపోయారు.

నిన్న మళ్ళీ ఈ నెల 10వ తేదీనాడు ఢిల్లీలోసమావేశమై చర్చలు కొనసాగిస్తారు.

నేటి చర్చలగురించి విలేకరులతో మాట్లాడుతూ శ్రీ నిజలింగప్ప కొన్ని విషయాలు తెలియజేశారు. ఈ సమావేశం తర్వాతకూడా తప్పనిసరి అని, భావించినందుకు ఈ వ్యవహారాన్ని ఆ మర్నాడు (అంటే 11వ తేదీనాడు) జరిగే వర్కింగ్ కమిటీ సమావేశానికి సమర్పిస్తామని ఆయనఅన్నారు.

"దేశంలోని అన్ని సరిహద్దు వివాదాలకు సత్వరంగా పరిశీలనా శాలను నిర్ణయించాలన్న తమ కోరికను" సరిహద్దు సమస్య విడివిడిగా తీసుకొని పరిశీలించాలని శ్రీ నిజలింగప్ప అన్నారు

పరిశీలనాశాలకు ఏదో ఒక అంశాన్నాని రావడానికి వేడెక్కు ఆతురు తేదీ అన్నవిషయం శ్రీ నిజలింగప్ప దృష్టికి తేగా "ఇదేమిటి? ఆటకు తాడుగదా" అని ఆయన అన్నారు

ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులూ నేటి ఉదయం 7వ నిముషాలపేపుచర్చలు జరిపారు.

చర్చలు సంతృప్తికరంగా సాగుతున్నాయని శ్రీ బాయక్ ఆతరువాత చెప్పారు.

ఆంజారీవద్ద కల అతిథి గృహంలో నేటి ఉదయం 10 గంటలకు చర్చలు ప్రారంభమైనాయి. మహారాష్ట్ర హోమ్ మంత్రి శ్రీ డి.ఎస్. దేశాయ్ మహారాష్ట్ర పరిశ్రమల శాఖ ఉపమంత్రి శ్రీ ఆర్. డి. పాటిల్ మైసూర్ ఆర్థిక మంత్రి శ్రీ రామకృష్ణ హెగ్డే కూడా చర్చలలో పాల్గొన్నారు.

కమీషన్ పరిశీలించవలసిన అంశాలపై ఈనెల 7వ తేదీలోగా ఒక అభిప్రాయానికి రావాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ చేసిన తీర్మానాన్ని పురస్కరించుకొని ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులూ సమావేశం కావడం ఇది రెండవసారి. మైసూర్ లోని నందిగొండలవల్ల గత నెల 7వ తేదీన వారు ఉభయులూ చర్చలు జరిపిన వివరాలు పాఠకులకు విదితమే.

అవసరమైతే కాంగ్రెస్ వర్కింగ్ కమిటి నిర్ణయించిన కాల పరిమితిని పొడిగించవలసినదిగా కోరగలమని విమానాశ్రయంవద్ద పత్రికాప్రతినిధులతో అంతకుముందు ప్రకటించారు శ్రీ నిజలింగప్ప తెల్పారు

ఎన్నికలద్వారా ప్రజాభిప్రాయాన్ని పేర్కొంటి నివాదాన్ని పరిష్కరించాలనే మాదనను అడుగుతున్నారా అని అడిగారు. ఈ సరిహద్దు వివాదానికి, గోవా సమస్యతో పోలిక లేదని అయన అన్నారు

విమానాశ్రయంవద్ద ఆయనకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి.పి. నాయక్ స్వాగతం చెప్పారు.

పరిశీలి చవలసిన కొత్త ప్రతిపాదన లేవి లేవని అయితే చర్చలవల్ల విశేషాలు పరిష్కారం కాగలవనే ఆశిస్తున్నామని శ్రీ నిజలింగప్ప చెప్పారు.

సరిహద్దు నిర్ణయానికి ప్రజాభిప్రాయ సేకరణ

గోవా ముఖ్యమంత్రి సూచన

బొంబాయి, సెప్టెంబర్ 5 (పి. టి. ఐ)

మైసూరు - మహారాష్ట్ర సరిహద్దు నిర్ణయం విషయంలోకూడా ప్రజాభిప్రాయ సేకరణ "సూత్రాన్ని వర్తింపజేయడంకన్న సమ్మతమేనని" గోవా ముఖ్యమంత్రి శ్రీ దయానంద బాండోడ్కర్ నేడు ఇక్కడ పత్రికా విలేకరులకు చెప్పారు.

కొలంబియాలో భూకంపం

బొగోటా, (కొలంబియా)
సెప్టెంబర్ 5 (రాయిటర్)

నేడు ఇక్కడ తీవ్ర భూకంపం సంభవించి ఐదుగురు మరణించారు. 15మంది గాయపడ్డారు.

పెద్ద భవనాలు కిటికీలు విచ్చినవి. ఒక చర్చిభవనం పడిపోయింది. లోపల ఉన్న పలువురు గాయపడ్డారు.

కొలంబియాలోని మరికొన్ని నగరాలలో కూడా భూమి కంపించింది. అతే నష్టాల వివరాలు తెలియలేదు.

యుగోస్లావియాలో కమ్యూనిస్టు పార్టీ పునర్వ్యవస్థీకరణ

బెల్ గ్రేడ్, సెప్టెంబర్ 5 (యు.పి.)

యుగోస్లావియా కమ్యూనిస్టుపార్టీని అమూలాగ్రంగా పునర్వ్యవస్థీకరించదలచినట్టు ప్రెసిడెంట్ టిటో రాజకీయ పార్టీ నాయకులకు చెప్పారని నిన్నటి రోజున ఇక్కడ తెలిసింది.

పార్టీ ఉనికిని సంపూర్ణంగా పార్శ్వపరచుకోవడానికి ఈ చర్య గైకొంటున్నట్టు ప్రెసిడెంటుతో వెల్లడిస్తూ కమ్యూనిస్టులీగ్ సమావేశం ఈ మాసాంతానికి జరగడం సంభవమని చెప్పారు.

చిన్నపార్టీ సంస్థలుకొనసాగేరోజులు గతించాయని, పాంథిక పరిణామాలను ప్రతిబింబించే చేయగల విస్తృతశాఖలలో కూడిన సంస్థలు ఉండడం అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు

కేంద్ర కమిటీలో ఒక సంస్థ వెలికొల్పబడుతుందని ఆయన పేర్కొంటూ ఈ సంస్థ కార్యక్రమాలు కాలం. కార్యతలను మాచించారు.

మెటల్ కార్పొరేషన్ చట్టం చెల్లదని సుప్రీంకోర్టు తీర్పు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 (పి. టి. ఐ)

మెటల్ కార్పొరేషన్ చట్టం చెల్లదని సుప్రీం కోర్టు నేడు తీర్పు చెప్పినది

1965 అక్టోబర్ 28వ తేదీన కేంద్ర ప్రభుత్వం మెటల్ కార్పొరేషన్‌ను స్వాధీనం చేసుకున్నది.

రాజ్యాంగం 31 (2) ఆర్టికల్ సవరించి, యీ కార్పొరేషన్‌కు పరిహారం చెల్లించడానికి చట్టంలో అవకాశం కల్పించలేదు కాబట్టి చట్టం చెల్లదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ సుబ్బారావు తీర్పు చెప్పారు.

హఠాత్తుగా ముఖ్యమంత్రి ఢిల్లీ పయనం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, సెప్టెంబర్ 5

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు హఠాత్తుగా ఢిల్లీకి వెళ్ళారు. ఆయన ఎందుకు వెళ్ళినదీ అధికారికంగా ఏమీ తెలియవచ్చుటకి ఎ.ఐ.సి.సి. నాయకుల గురించి తిరుగుబాటు వర్గం లేవదీసిన అభ్యంతరాలపై ఎ.ఐ.సి.సి పరిశీలన జరుగుతున్నందున అందుకే వెళ్ళారని భావిస్తున్నారు.

న్యూఢిల్లీ: ఈ రోజు సాయంకాలం ఇక్కడికి చేరుకోగానే ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి విమానాశ్రయంనుండి నేరుగా శ్రీ కామరాజ్ నివాస గృహానికి వెళ్ళారు.

శ్రీ పాదిక్ అలి తిరుగుబాటువర్గం అభ్యంతరాలపై తన పరిశీలన పూర్తి చేయడం ముఖ్యమంత్రి ఇక్కడికి ఆకస్మికంగా రావడం ఒకేపాలి జరిగాయి.

హనోయ్ సమీపంలో క్షిపణి కేంద్రం ధ్వంసం

సైగాన్, సెప్టెంబర్ 5 (రాయిటర్)

అమెరికా యుద్ధ విమానాలు నిన్న హనోయ్ సమీపంలోని చమురు గిడ్డంగులను, క్షిపణి కేంద్రాన్ని ధ్వంసం చేసినవని అమెరికా సైనిక ప్రతినిధి చెప్పారు

సగరంలో ఇల్లుకూలి ముగ్గురి మరణం

ముగ్గురికి గాయాలు: ఎడతెగని వర్షాలవల్ల పల్లపు ప్రాంతాలు జలమయం

హైదరాబాద్, సెప్టెంబర్ 5 (పిటిఐ)

నగరంలోని పాతబస్తీలో నేటి తెల్లవారుజామున రెండుఅంతస్తుల భవనం కూలిపోయి ఇద్దరు ముగ్గురు మరణించారు. మరిముగురు గాయపడ్డారు.

అతివనంలోని ఆరుగురూ నిద్రిస్తుండగా ఆ దుర్ఘటన సంభవించింది. తల్లి, ఎనిమిది సంవత్సరాల కుమారుడు 16 సంవత్సరాల కుమారె మరణించారు.

దాదాపు వారంరోజుల నుండి ఎడతెగకుండా వర్షం పడుతూ ఉండడంవల్ల కప్పు కూలిపోయింది. ఈ విషయం తెలియగానే అగ్నిమాపకదళం ఆ వెంటనే తరలివచ్చి తల్లిని మరో కుమార్తెను, పొరుగు టివిల్లవానినీ శిథిలాలనుండి బయటకు తీసారు. గాయపడినవారిని ముగురిని ఉస్మానియా ఆసుపత్రిలో చేర్చారు

పాతబస్తీలోని పెక్కు ఇళ్ళగోడలు కూలిపోయాయని పలువు ప్రాంతాలలో గడిచిపెలు జలమయమైనాయని అగ్నిమాపకదళ వర్గాలవారు తెలిపారు

ఇకు కూలిపోయిన సంఘటనలు తెలియగానే అక్కడకు వెళ్ళి వారికి తోడ్పడే నిమిత్తం నగర మునిసిపల్ కార్పొరేషన్ వారు ఒక బృందాన్ని పంపారు.

రాష్ట్ర హోమ్ వ్యవహారాల మంత్రి శ్రీ మీర్ అహమద్ అలీఖాన్ నేటి మధ్యాహ్నం ప్రమాదం సంభవించిన ప్రాంతాన్ని సందర్శించి, దుఃఖంలో మునిగియున్న కుటుంబానికి తన పామ భూతిని తెలియ జేశారు.

వాతావరణ సూచన

హైదరాబాద్, సెప్టెంబర్ 5

తెలంగాణ ప్రాంతంలో గత 24గంటలలో మంచివర్షం కురిసినది కోస్తా ప్రాంతాలలో కుండపోతవర్షం రాయలసీమలో వాతావరణం పొడిగా ఉన్నది.

నిజామాబాద్‌లో 13 మిల్లిమీటర్లు రామగుండంలో 12మిల్లిమీటర్లు హనుమకొండలో 8 మిల్లిమీటర్లు భద్రాచలం, హైదరాబాద్‌లలో రెండేసిమిల్లి మీటర్ల వర్షం కురిసినది

వచ్చే 48 గంటలలో తెలంగాణా ప్రాంతంలో భారీవర్షాలు కురియవచ్చు.

[illegible]

ఉస్మానియా [illegible] సమ్మె

హైదరాబాద్, సెప్టెంబర్ 5 (పి.టి.ఐ)

[illegible] కౌన్సిల్ [illegible] ఉస్మానియా [illegible] విద్యార్థులు నేటి నుండి సంకేతికంగా సమ్మె ప్రారంభించారు

పంచాంగం

మంగళవారం, సెప్టెంబరు 6

స్వస్తిశ్రీ లాంధ్రమాన విశ్వావసు నామ సంవత్సర దక్షిణాయణ శరదృతువు భాద్రపద మాసం కృష్ణపక్ష తదియ సా. గం. 5-45 నిం॥ వరకు తదుపరి చవితి తెల్లవారి ఉదయం గం. 8-08 నిం॥ వరకు తర్వాత స్థితి పర్యంతం రాత్రి గం. 8-6॥ నిం॥ నుండి గం. 10-42 నిం॥ వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా అశుభము. ఉదయము ప్రయాణము లకూ, ఉద్యోగ ప్రయత్నములకూ పైక్యత్యలేవనూ కాకారంగ సంబంధ వివాహములకూ అధమము. మధ్యాహ్నము నుండి సాయంగా ఉపకూ శుభము కాదు.

మధ్యాహ్న సాయం సమయములు బహిరంగ సభలకూ పైక్యత్యలేవనూ గృహప్రవేశాదియందు మార్పులకూ వ్యాపారపు బట్టలకూ, గృహములు భూములు కొనుగోలు చేయుటకు శుభము కాదు.

వ్యాపార రంగం :- పెండి ప్రతి జనపదార యథాతథముగా గడుపుట లాభకరము. మూలెలు మూలెలు సాకులు. పేరు దర తగ్గును.

ఆంధ్రభూమి

మంగళవారం 6, సెప్టెంబర్ 66

ప్రజలకు అర్హమైన పాలకవర్గం

కాలక్రమాన అదొక లాంఛనం గా, ప్రయోజనరహిత సంప్రదాయంగా పరిణమించింది గనుక, ప్రతి పక్షాలు తమతమ "మానిఫెస్టో"లను ప్రకటిస్తాయి గనుక, అధికార పార్టీకూడా ఎన్నికల "మానిఫెస్టో" నొకటి తయారు చేస్తుంది గాని, వాస్తవానికి అటువంటి అవసరం కాంగ్రెస్ పార్టీకి ఏమున్నది?

ఆ నిరర్థక తతంగానికి స్వస్తిచెప్పివా కాంగ్రెస్‌కు నష్టం ఉండదు. నిర్దిష్టమైన ఆర్థిక, రాజకీయ సిద్ధాంతాలను మనసారా నమ్ముకుని వాటికోసం స్వార్థరహితంగా కృషిచేసేవారిని మాత్రమే అభ్యర్థులుగా నిలబెట్టాలనే పటింపు అధికారపార్టీకి ఎన్నడూ లేదు. అన్ని పార్టీల కార్యక్రమాలనూ, లక్ష్యాలనూ, ఆకళింపుచేసుకుని తుల వాత్మక పరిశీలన జరిపి అన్నింటిలోనూ కాంగ్రెస్ లక్ష్యాలు సమర్థించదగినవి గాబట్టి ప్రజలు కాంగ్రెస్‌కు వోటు చేయడం లేదు. ఆ రకమైన బాదరబందీ ప్రజలుగాని, అధికార పార్టీగాని పెటుకోనప్పుడు, "మానిఫెస్టో"ను తయారు చేయడం "శుద్ధ దండుగ". అందులో ఏమున్నదో చూసే ఆసక్తి కాంగ్రెస్ పార్టీలో అత్యధికులకే లేదు.

ఐనప్పటికీ ఎన్నికల ప్రణాళిక తయారు చేయడం లాంఛనంగనుక కాస్త శ్రమించడం తప్పదుమరి! అందుకే ఆదివారంనాడు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులూ, తదితర ప్రముఖులూ ఢిల్లీలో సమావేశమై, ఓపికగా గంటన్నర కూర్చుని ఎన్నికల ప్రణాళిక ముసాయిదాను స్థూలంగా పరిశీలించారు. క్రిందటి జనరల్ ఎన్నికప్పుడు ఉపయోగించిన ఆశయాలదస్తరాన్నిదుమ్ముదులిపి అక్కడక్కడ బొట్టూకాటుకా పెటి శ్రీ దేభర్ కొంతవరకూ తడటాలు పడ్డారట. అదికాక శ్రీ ఎస్.కె.పాటిల్, శ్రీ టి.టి. కృష్ణమాచారి వేర్వేరుగా తలకొకముసాయిదా తయారుచేశారట. కాంగ్రెస్ పెద్దలు ఏకసంతగ్రాహులు గనక, మూడు ముసాయిదాలనూ తొందరే నిముషాలలో "అందందు పరికించి" ఆనాటికి కొలువుకూటం చాలించారు.

ముసాయిదా రచనకు ఒక ఉపసంఘం ఉన్నది. వాళ్లు నేడు కూడా సమావేశమవుతారట. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తిరిగి 11వ తేదిన సమావేశమై, దస్తరానికి తుదిరూపమిస్తుంది.

ఆశయ సంపుటిని చేతధరించి అగ్రవాయకత్వం తదుపరి చేసేదేమిటి? జనరల్ ఎన్నికలలో అభ్యర్థులను నిర్ణయిస్తుంది. ఆ నిత్కృష్టపిలో సంపుటిని మూలపెట్టేసారు ఏ నియోజకవర్గంలో ఎవరికి టికెట్టు యివ్వాలి?-నిర్ణయించడానికి యీ దస్తరం గుడ్డి గవ్వకు కొరగాదు. ఫలానా నియోజకవర్గంలో ఏకులస్థులు అధికంగా ఉన్నారు? వాళ్ల వోట్లు నింపాదించే నేర్పు ఎవరికున్నది? అభ్యర్థి కుబేరుడు, పలుకుబడి, డబ్బు విరివిగా ఖర్చుపెట్టగలిగే స్తోమత అతడు ఏ ముఠాకు చెందినవాడో ఆ వైపరి. మొదలైనవన్నీ క్షుణ్ణంగా పరిశీలిస్తారు. గెలుపు సాధిస్తాడని నమ్మకం కలిగించే ఘనుడికి ఆ టికెట్టు లభిస్తుంది.

అంతేగాని అతడి ఆశయాలు విశ్వాసాలు ఎవరికి కావాలి? అతడు నిరంకుశ భూస్వామి, దుర్భర కులతత్వవాది, కావచ్చు. ఐతేనేం? సోషలిజమ్ పేరు వింటేచాలు అతడు లోలోపల మండిపడవచ్చు పడితేనేం? బ్లాక్ మార్కెట్ వ్యాపారి లేదా గూండానాయకుడు ఏదైనా కావచ్చును ఐతేనేం? గెలుస్తాడా లేదా? అదొక్కటే గీటురాయి.

ఇంక-వోటరులైన ప్రజా సామాన్యం సంగతా? వాళ్లూ అదే స్థితిలో ఉన్నారు. తమకులసుడికే వోటువేస్తారు పాలకవర్గంలోపలుకుడి తగి తమకు చేసిన చిన్న చిన్న పనులు చేయించగలిగేవ్యక్తికే వోటు వేస్తారు. సానిక పెత్తందారు ఏది చెపితే అది చేస్తారు ఏమెట్టుకా మెట్టులో ఉన్న వ్యక్తి తనకన్న కిందిమెట్టులో ఉన్నవాడిని అణచివేయాలని చూస్తాడు. అంతేగాని ఆశయాలు, లక్ష్యాల గొడవ ఎవరికి కావాలి? ప్రజలలో సరియైన పద్ధతిలో రాజకీయ పరిజ్ఞానం పెరగకుండా మొదటినుండీ పాలకవర్గం చాలా కట్టుదిట్టాలు చేసింది రాజకీయాలు కేవలం వ్యక్తుల నాధారంచేసుకుని నడవడం అలవాటు చేసింది.

స్వార్థం, పంకుచితత్వం, దుర్భరమైన కులతత్వం, స్థానిక, ప్రాంతీయ దురభిమానాలు, అన్నింటినీ పాలకవర్గం నేర్పుగా రెచ్చగొడితే అధే జాగుంటుందని వాటికి లొంగిపోయిన ప్రజానీకం, రాను రాను దేశం క్షీణదశకు వస్తుంటే "ఎందువల్ల చెప్మా!" అని ఆశ్చర్యపోతున్నది! బాధలు ఎక్కువవుతూంటే కోపం తెచ్చుకుంటున్నది. ఎవరిమీద కోపం? ఎవరిమీద అసంతృప్తి? పాలకవర్గం తన స్వార్థంకొసంతప్పుదారిపట్టిస్తే, అప్రయత్నంగా లొంగిపోయిన ప్రజానీకం. అవినీతికరమైన పాలకవర్గం తమను పరిపాలిస్తూ బాధలుఎక్కువ చేస్తూంటే, లోపం ఎక్కడుందో అర్థంకాక విత్తరపోయి చూస్తున్నది! తమకుఅర్హమైన పాలకవర్గమే లభించాక అసంతృప్తి చెంది ఏం ప్రయోజనం?

ఫలానా అభ్యర్థి తమకులస్థుడు కాబట్టి అతడికే వోటు వేసి గెలిపించిన ప్రజలు ఇంతకంటె సుపరిపాలన రాలేదని జుట్టు పీక్కొనడంలో అర్థం లేదు. మహారాజులకూ జమీందార్లకూ, పదవీరాయుళ్లకూ కులతత్వవాదులకూ సాష్టాంగపడి, వాళ్లు సోషలిజాన్ని తీసుకురాలేదేమని దిక్కులు చూడడం అవివేకం కాదా? ప్రజలలో రాజకీయ పరిజ్ఞానాన్ని పాలకవర్గం కలిగించలేదు నిజమే; ఐనప్పటికీ, మూడు జనరల్ ఎన్నికలు జరిగిన తర్వాతనైనా ప్రజలలో కొంతవరకైనా జ్ఞానోదయం కలగవద్దా? జాత్యాలిక ప్రయోజనాల కోసమే తాపత్రయపడే ప్రజానీకం, కులతత్వంలో వెచ్చని సుఖాన్ననుభవించే ప్రజానీకం, అన్నీ తెలిసివా అవినీతి పరులకు నిరాజనాలిచ్చే ప్రజానీకం, రేపటి దుస్థితికి తమ బాధ్యత ఏమీ లేదనుకోవడం అన్నా పంచన అవుతుంది. నిరక్షరాస్యులే కాక, గ్రామీణులే కాక, విద్యావంతులు సైతం అందరికన్న ఎక్కువగా స్వార్థాన్నీ, కులతత్వాన్నీ, పంకుచితత్వాన్నీ ప్రవర్తననూ ప్రదర్శిస్తున్నప్పుడు ఎవరు ఎవరిని విమర్శిస్తున్నట్టు?

ప్రజలలోని దౌర్బల్యాలను అధికారపార్టీ కేర్పుగా వినియోగించుకుంటున్నది ప్రజలకు అభ్యంతరం లేకపోగా, సహకరిస్తున్నారు. ప్రజాస్వామ్యం పెత్రిలలువేసి అవినీతి పెరగడంలో ఆశ్చర్యమేముంది?

విజయవాడలో రాబోయే రెండునెలలలో బియ్యం సరఫరా క్లిష్టం

డాక్టర్ చలపతిరావు సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబర్ 5

కృష్ణాజిల్లాలోను ప్రత్యేకించి విజయవాడ పట్టణంలోను బియ్యం సరఫరా క్లిష్టమవుతుందని, కాబోయే రెండు నెలల కాలంలోను పరిస్థితి క్లిష్టతరకావచ్చునని తనకు లభించిన సమాచారాలవల్ల తెలుస్తూందని పేర్కొంటూ కాసర్ల సభ్యుడుడాక్టర్ టి.వి.ఎస్ చలపతిరావు ఒక ప్రకటన చేశారు.

ఆహార పరిస్థితిని గురించి జిల్లా కలెక్టరు కూడా ఆందోళన చెందుతున్నట్టు మొన్నటి రోజున ఇక్కడ జరిగిన ఆహార సలహా సంఘం సమావేశంలో పాల్గొనిన సభ్యులుకూడా ఆయనకు చెప్పారు. పట్టణంలోని చిల్లర డిపోలకు రోజుకు 1500 క్వింటాల్స్ బియ్యం కావలసి ఉన్నది. కాని పట్టణంలోని 880 బోగస్ డిపోలకు రోజుకు ఒక వెయ్యి క్వింటాల్స్ బియ్యం మాత్రం సరఫరాఅవుతూంది. బియ్యం పరుకును ఆహారధాన్యాల కార్పొరేషన్ నిల్వలమండి తీసుకోవడంవల్ల. ఒక కిలో బియ్యంధర 80 పైసలకు పెరిగింది.

ఆహార పరిస్థితిని ముఖ్యమంత్రికి నివేదించినట్టు. ఈ సందర్భంలో వెంటనే దత్యాపుఅరిపి పరిస్థితిని మెరుగు పరచడానికి సముచితమైన చర్యలు తీసుకోవడానికి సాధ్యమైన సూచనలు చేసినట్టు డాక్టర్ చలపతిరావు చెప్పారు.

జిల్లా అవసరాలకు కావలసిన అక్కర్లు పరకు గ్రామాలలో నిల్వ ఉన్నదని, ప్రభుత్వం అమలుచేసేతంలో కంట్రోల్ ధరకు బియ్యం నరుకు మార్కెటుకు రాగలదని, బియ్యం వర్తకుల సంఘం ప్రతినిధి, కోనవరేటివు సెంట్రల్ స్టోర్సు కార్యదర్శి శ్రీ ఎ. కామేశ్వరరావు మొన్నటిరోజున ఇక్కడ చెప్పారు.

పత్రికా విలేకరులపై ఢిల్లీ యూనివర్సిటీ విద్యార్థుల అఘాయిత్యం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 (యు.ఎన్.ఐ)

ఢిల్లీ యూనివర్సిటీ విద్యార్థులు నేడు ఒక స్థానిక దినపత్రిక చీఫ్ రిపోర్టర్ మ లాతీతో తలపై మోది గాయపరచారు. అదే పత్రికకు చెందిన మరొక రిపోర్టర్ ను ఇనుపకడ్డీతో కొట్టారు.

మరొక పత్రికకు చెందిన మహిళా రిపోర్టర్ పైనకూడా విద్యార్థులు దెయి చేసుకున్నారు.

నిర్ణీత కార్యక్రమానుసారం వైస్ ఛాన్సలర్ శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ ప్రసంగించవలసిన స్థలం-స్టేట్ మైదానం-లో సుమారు 8000 మంది విద్యార్థులు గుమిగూడి నినాదాలు చేయసాగారు. అంతకుముందు వైస్ ఛాన్సలర్ నివాస గృహానికి ఊరేగింపుగా వెళాలని విద్యార్థులు నిశ్చయించుకున్నారు.

వైస్ ఛాన్సలర్ పరిగా పని చేయక పోవడంవల్ల శ్రీ దేశ్‌ముఖ్ ప్రసంగించ లేకపోయారు. పత్రికా విలేకరులు స్థలంలో ఉన్నారన్న విషయం తెలియగానే "మాకు వ్యతిరేకంగా బాసవారిని చంపేస్తాం"అంటూ విద్యార్థులు పత్రికా విలేకరులపైన కాలి చేశారు.

దొంగ రైల్వే టికెట్లు అమ్ముతున్న ముఠా కలకత్తాలో అరెస్టు

న్యూఢిల్లి, సెప్టెంబర్ 5 (పి.టి.ఐ)

దేశంలోని వివిధ ప్రాంతాలకు దొంగ రైల్వే టికెట్లు అమ్ముతున్న ఒక ముఠాను కలకత్తాలో అటవీల పట్టుకున్నారని రైల్వేల సహాయమంత్రి డాక్టర్ రామ్‌సుభాగ్ సింగ్ రేడు లోక్ సభలో చెప్పారు.

శ్రీ విశ్వనాథపాండే వ్రాసిన వ్యవహారి ప్రశ్నకు సమాధానం చెబుతూ రైల్వే కోర్టుకు చెందిన అవినీతి నిరోధకశాఖ సహాయంతో కలకత్తా పోలీసులు యీ ముఠాలను పట్టుకున్నారని శ్రీ సింగ్ చెప్పారు.

పోలీసులు కేసు దర్యాప్తు చేసున్నారు కలకత్తాలోని ఒక ప్రింటింగ్ ప్రెస్ నుంచి దొరారని మోసి అవే వ్యక్తి యీ దొంగ వ్యాపారానికి పెట్టుబడి పెడుతున్నాడని తూర్పు రైల్వేలకు చెందిన ఇద్దరు ఉద్యోగులకు కూడా ఇందులో సంబంధముందని డాక్టర్ రామ్‌సుభాగ్ సింగ్ చెప్పారు.

మందుల కంపెనీల ప్రతినిధుల సమావేశం

పూరీ, సెప్టెంబర్ 5 (పి.టి.ఐ)

మందుల కంపెనీల ప్రతినిధుల అఖిల భారత సమాఖ్య వర్కింగ్ కమిటీ సమావేశం అక్టోబర్ 2న హైదరాబాద్‌లో జరుగుతుంది.

సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. సి. గంగూలీ విన్న ఈ విషయాన్ని ఇక్కడొక సమావేశంలో సెలవిచ్చారు.

ఆర్. టి. సి. సిబ్బంది సంఘ నాయకుల నిరాహారదీక్ష విరమణ

హైదరాబాద్, సెప్టెంబర్ 5 (ఎన్.ఎస్)

ఆర్.టి.సి. ఉద్యోగుల సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ ఏ.ఎస్. అబ్రహాం అధ్యక్షతన మొన్న జరిగిన సభలో సంఘ హైదరాబాదు శాఖ నాయకులు తమ మూడు రోజుల నిరాహార దీక్షను విరమించారు.

కార్మిక రోడ్ రవాణా సంస్థ సిబ్బంది సంఘ అధ్యక్షుడు శ్రీ మద్దుంమొహియుద్దీన్ నిరాహార దీక్షను కొనసాగించిన నాయకులకు పండ్లరసం ఇచ్చారు. హైదరాబాద్ శాఖ నాయకులు ఆందోళన కొనసాగించినందుకు ఆయన వారిని అభినందించి సిబ్బంది కోర్కెలను పరిష్కరించనందుకు ఆర్.టి.సి. యాజమాన్యాన్ని విమర్శించారు.

ఉద్యోగుల సమస్యల విషయంలో ఆర్.టి.సి. అధికారులు నిర్లక్ష్య వైఖరిని అవలంబించినట్టు ఆర్.టి.సి. సిబ్బంది సంఘ హైదరాబాదు శాఖ కార్యదర్శి సయ్యద్ ఉస్మాన్ పేర్కొన్నారు.

ఆర్.టి.సి.డిపోల మేనేజర్ల వల్ల సిబ్బంది పెక్కుఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తున్నట్టు రోడ్ రవాణా సంస్థ సిబ్బంది సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ అబ్రహాం పేర్కొన్నారు. ఉద్యోగుల ఇబ్బందులను తొలగించడానికి డిపోల మేనేజరు పదవులను ఎంత త్వరలో తీసివేస్తే అంతమంచిదన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు.

నేడే ఉపాధ్యాయుల కోర్కెల దినం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ సెప్టెంబర్ 5

రాష్ట్రంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తమ అధ్యాపకులు రేపు రాష్ట్రవ్యాప్తంగా కోర్కెల దినం జరుపుతున్నారు.

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ వేతన స్కేలును అమలుపరచవలసినదిగా కోరుతూ పాఠశాలల అధ్యాపకులు రేపు సమావేశాలు జరుపుతారు. ప్రభుత్వ పరిధిలో నడపబడుతున్న పాఠశాలల ఉపాధ్యాయులు ఆందోళన జరుపుతారు.

రేపు సాయంత్రం రవీంద్రనివాస్‌లో జరిగే పాఠశాలల అధ్యాపకుల సమావేశంలో కౌన్సిల్ అధ్యక్షులు శ్రీ వి. పి. రాఘవాచారి, కౌన్సిల్ డిప్యూటీ చైర్మన్ శ్రీ ఎం. ఆనందం ప్రసంగిస్తారు.

ప్రభుత్వ కాలేజి టీచర్ల సంఘం అధ్యక్షులు శ్రీ ఎస్. శ్రీధర్ స్వామి విలేకరులకు పేడి విషయం చెప్పారు.

విద్యాశాఖమంత్రి సిఫార్సులను గూర్చి చర్చించడానికి త్వరలో ఒక సమావేశం ఏర్పాటు చేస్తున్నట్టు శ్రీ శ్రీధరస్వామి చెప్పారు.

త్వరలో కోరాడ జర్మనీ, ఫ్రాన్స్ సందర్శన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5

ఫ్రాన్స్ భారతసాంస్కృతిక సంఘం ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీ ఎ. కోరాడనరసింహారావు ప్రసంగిస్తూ కూచిపూడి నాట్యకళను ప్రశంసించారు.

శ్రీమతి ఇందిరాగాంధి సమావేశానికి అధ్యక్షత వహించారు.

నాట్యకళ పై ఫ్రాన్స్, జర్మనీలలో ఉపన్యాసాలుఇవ్వడానికి శ్రీ కోరాడను త్వరలో ఆదేశాలకు పంపుతున్నామని ఫ్రెంచి రాయబార కార్యాలయంలోని సాంస్కృతిక శాఖాధికారి తెలిపారు.

సంగారెడ్డి స్వచ్ఛంద కార్యకర్తల సమావేశం

సంగారెడ్డి, సెప్టెంబర్ 5

సంగారెడ్డి స్వచ్ఛంద కార్యకర్తల సమావేశం ఆటవల ఇక్కడ జరిగింది. శ్రీ సి. రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు. కార్యాలయ ఏర్పాటు డైరెక్టరేట్ కార్యదర్శి పాండ్యరాజన్ మొదలైన అభివృద్ధి కార్యక్రమాల గురించి మాట్లాడారు. సమావేశంలో చర్చించారు. శ్రీ యాదులు, ఎం.యాదయ్య, యాదిమియ్య, విష్ణువర్ధన్ రెడ్డి, లక్ష్మణ్ కుమార్ షెక్ సాబు ప్రసంగించారు.

సిమెంటు స్టాకిస్టుల సంఘ సమావేశం

విజయవాడ, సెప్టెంబర్ 5

సిమెంటు స్టాకిస్టుల రాష్ట్ర సంఘ కార్యవర్గ సమావేశం శ్రీ ఎస్.వి.రావు అధ్యక్షతన ఆటవల ఇక్కడ జరిగింది.

సిమెంటు సరఫరాలో తమను విమర్శించడంపట్ల కార్యవర్గం విచారం ప్రకటించింది.

రామన్న జనవరిలో సంఘ వార్షికోత్సవం జరపాలని కార్యవర్గం నిర్ణయించింది. అందుకు సమావేశానికి శ్రీ జి.డి. పోమాసీని ఆహ్వానించే అధికారం శ్రీ జి. రామారావాయుడుకు ఇచ్చారు.

ఈ నెల 8వ తేదీన గుల్బార్గాలో ప్రధాని విశ్రాంతి

శ్రీనగర్, సెప్టెంబర్ 5 (పి.టి.ఐ)

ప్రధాని ఇందిరాగాంధి ఈనెల 7వ తేదీన కాశ్మీర్ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రథమ వార్షికోత్సవాలలో పాల్గొనడానికై ఇక్కడికి వచ్చినప్పుడు గుల్బార్గా ను సందర్శిస్తారని చమ్మేసాహిబ్ అతిథి గృహంలో రెండు రోజులపాటు విశ్రాంతి తీసుకుంటారని తెలుస్తున్నది.

ఈనాడు

బందరులో యల్.ఐ.సి. డివిజనల్ కార్యాలయం

అర్జా.

మచిలీపట్నంలో వున్న యల్.ఐ.సి. డివిజనల్ కార్యాలయాన్ని విజయవాడకు తరలించవలసినదిగా కోరుతూ కోనతమంది విజయవాడ పురప్రముఖులు యల్.ఐ.సి. పైరెక్టరేట్‌కు విజ్ఞప్తులు పంపినట్లు పత్రికావార్తలు తెలుపుతున్నాయి.

యల్.ఐ.సి. డివిజనల్ కార్యాలయాన్ని మచిలీపట్నం, గుంటూరు కాకినాడ విజయవాడ పట్టణాలలో ఎక్కడ కార్యాలయంగా ఏర్పాటు చేయాలి అని విషయం అధికారుల ఆలోచనలో వున్నట్లు తెలుస్తున్నది. ఈ ఆలోచనను వ్యతిరేకిస్తూ బందరు పౌరులు 1966 లోను 1968లో ఇప్పుడూకూడా కార్యాలయాన్ని అడ్డుకోవడం గురించి విన్నవించినట్లు తెలియవస్తున్నది.

ఈ డివిజనల్ ఆఫీసుకు ప్రతినిధిత్వం వహిస్తున్న రెండు కార్పొరేషన్ల పరిధిలో కార్పొరేషన్ ఎంప్లాయీస్ అసోసియేషన్ మచిలీపట్నం, మరియు సమస్యలు కార్పొరేషన్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ కార్పొరేషన్ మచిలీపట్నం డివిజన్ కూడా యీ తరలింపు వల్ల పాడవను వ్యతిరేకిస్తూ తీర్మానాలు అమోదించాయన్నారు.

మచిలీపట్నం జిల్లాకేంద్రం గా మారి ప్రజలు పెక్కు ఇబ్బందులకు గురికావలసి వస్తుంది. హైదరాబాద్ నుండి రాయచూర్ వెళ్ళే బస్సు ఈ గ్రామం నిలుపుతుంది. రాయచూర్ నుండి తిరిగి వెళ్ళే బస్సు 4.15 గంటలకు వస్తుంది. కాబట్టి కేంద్రమైన మచిలీపట్నంలో పెక్కు కార్యాలయాలు ఉన్నాయి. ఇక్కడి ప్రజలు వారి పనుల నిమిత్తం కాలూకాలు కేంద్రానికి వెళ్ళడానికి, సమీపంలో ఆక్కడికి చేర్చగల బస్సు మిక్కిలి అవసరం. గుడిగండ్ల బస్సు సేవకి ఉదయం 7 గంటలకు చేరడానికి ప్రజలు మూడుబాబుగుమైళ్ళు దూరం నుండి రావలసివస్తుంది. దూరగ్రామాల ప్రజలు తెల్లవారుఝామున 4గంటలకే రావలసివస్తుంది. డబ్బులో ప్రయాణం చేసే వారిపరిస్థితి ఇలా చిక్కులలో కూడివుంటుంది. మొదటిబస్సు కిక్కిరిసి రావడంవల్ల ఇక్కడ అవరు. మధ్యాహ్నం 2గంటలకు ఇక్కడికి వస్తుంది. ఈ బస్సులో మక్తల్‌కు వెడితే, సాయంకాలానికి కార్యాలయాలు మూసివేస్తారు. కాంట్రాక్టు ప్రజలు అవారి) అక్కడ ఉండవలసివస్తుంది.

ఇక్కడికి 8,4 మైళ్ళ దూరానగల గ్రామాలప్రజలు ఉదయాన లయలు దేరి మక్తల్ వెళ్ళి అక్కడపనులుపూర్తి చేసుకొని సాయంత్రానికి తిరిగి రావడానికి వీలుగా గుడిగండ్లవద్ద ఎక్స్‌ప్రెస్ బస్సుసౌకర్యం ఏర్పాటుచేయాలని ఆర్.టి.సి అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

గుడిగండ్ల యాలాల రామలింగం

* * * *

సర్కారువారి పాలలోపలుడా నీళ్లా?

అర్జా.

ప్రభుత్వ యాజమాన్యంలో నడుస్తున్న సంస్థలన్నా, కార్యాలయాలన్నా ప్రజలకు అసూయ. ఏమ్యాజాలం పెరిగిపోతున్నది. ఆహార శాఖ చూడండినిరసరా తెప్పే వస్తువులు కల్తీలేనివి మచ్చుకైనా కనబడవు గదా! రేపను దుకాణాలు తెరిచి ఉత్తమధ్యానికి దానం చేస్తున్నారా? లేదే! ఒక ప్రయివేటు పాలుపోసే, ఒక ప్రభుత్వపు దుకాణానికి తేడా వ్యత్యాసం కనిపిస్తుంది.

ప్రభుత్వం మంచి వస్తువులే సరఫరా చేయడానికి ప్రయత్నిస్తూండవచ్చు. కాని ఆ కాణ్యమైన సరకు ప్రజల చేతికి వచ్చే వరికి కల్తీకనబడుతుంది. ఈమధ్య జరిగే ఇంద్రజాలం అపరాత్యరుడికే తెలియాలి. గేదెచిక్కని పాలిచ్చినా మన దాకా వచ్చే సరికి నీళ్లపాలే పోతుంది. బహుశా ఇది అంతేనేమో!

విద్యానగర్ కాలనీకి ఒక పాల సరఫరా కేంద్రాన్ని ఏర్పాటు చేసారు. ప్రజలకే పాలని సరఫరా చేస్తున్నారు. అంతవరకూ బాగానే వుంటుంది. పాల వ్యాపారస్తులు కొద్ది పాలకి కొద్ది నీళ్ళు కలిపి అమ్ముతున్నారంటే ఈ డిపోలో అలాంటిపాలే సరఫరా అవుతున్నాయి. కనక నీళ్ళపాలు పోస్తున్నారు. అది కూడా పిండిపాలు ఎన్ని లీటర్లని కొనేటాము. దానికి కిందట్లోనుంచి కార్డు లున్న వాళ్ళకుమాత్రమే మోతాదు కొలతతో సప్లై చేస్తున్నారు పాలలో నిన్నటిభాగం ఎక్కువవాడడంతో అవసరాలకు సరిపోవడంలేదు. నీళ్ళపాలతోలేపే కాపీలు, పెరుగులూ, ఉత్తనీళ్లుగా రుచి రహితంగా ఉంటున్నాయి.

దీన్నిబట్టిచూస్తే లయిట పాలెనయమనిపిస్తోంది. తెల్లవారు ఝామునే గిన్నెలు మోసుకుపోయి గంటల తరబడి క్యూలోనిలబడి పొందే నీళ్ళపాలకన్నా పాలవ్యాపారస్తులు ఇంటికి తెచ్చిపోసే పాలెనయం.

ఇటువంటి లోటుపాటువల్లనే వర్గీకరణ ఎప్పుడుంస్థ లంటే జరుగుతున్నది. విద్యావంతులుగుతున్నది. ప్రొద్దున్నే పాలకు తర్వాత బస్సులకు క్యూ, మధ్యాహ్నం రేషనుకు క్యూ, జీవితంలో సగభాగం పైగా క్యూలలో నిలబడటమే జరుగుతోంది.

ఈ పాల కేంద్రాలకు పంపబడిన అధికారులు నీళ్ళుకలపనిపాలు ప్రజలకు అందేట్లు చేయగలుగుతారా! ఏమో అనుమానమే.

కె. సుందరరావు

విద్యానగర్ కాలని,

పెద్దపల్లి గ్రామంలో నల్లాల కొరత

అర్జా.

రమారమి 15 వేల మంది జనాభా నివసిస్తున్న పెద్దపల్లి గ్రామంలో ఇప్పటి వరకు నల్లాల పారుదల ఏర్పడలేదు. గ్రామస్థులు మంచినీటికోసం గ్రామంలోని కంచరిలాని వద్దకు వెళ్ళి మంచినీరు తెచ్చుకోవాలి. మంచినీటికోసం ప్రజలు పెక్కుకాదలు పడవలసి వస్తూంది. కాబట్టి అధికారులు ఈగ్రామ ప్రజల ఇబ్బందులను సానుభూతితో పరిశీలించి వెంటనే నల్లాల పారుదల ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

పెద్దపల్లి కె. మధుసూధనరావు

వరంగల్ జిల్లా నుండి 10 అసెంబ్లీ స్థానాలకు స్వతంత్ర పార్టీ పోటీ

వరంగల్, సెప్టెంబర్ 5

వరంగల్ జిల్లానుండి వచ్చే అసెంబ్లీ స్థానాలకూ మూడు పార్లమెంటు స్థానాలకూ తమ పార్టీ అభ్యర్థులను పోటీకి పెట్టాలని స్వతంత్రపార్టీ జిల్లా కార్యవర్గం కమిటి నిర్ణయించింది. అయా స్థానాలలో పోటి చేయవలసిన అభ్యర్థుల పేర్లను కూడా వర్కింగ్ కమిటి నిర్ణయించింది.

సంగారెడ్డి స్వచ్ఛంద కార్యకర్తల సమావేశం

సంగారెడ్డి, సెప్టెంబర్ 5

సంగారెడ్డి స్వచ్ఛంద కార్యకర్తల సమావేశం ఆటవల ఇక్కడ జరిగింది. శ్రీ సి. రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు. కార్యాలయ ఏర్పాటు డైరెక్టరేట్ కార్యదర్శి పాండ్యరాజన్ మొదలైన అభివృద్ధి కార్యక్రమాల గురించి మాట్లాడారు. సమావేశంలో చర్చించారు. శ్రీ యాదులు, ఎం.యాదయ్య, యాదిమియ్య, విష్ణువర్ధన్ రెడ్డి, లక్ష్మణ్ కుమార్, షెక్ సాబు ప్రసంగించారు.

షాద్‌నగర్ మహిళా మండలి భవనానికి శంకుస్థాపన

షాద్‌నగర్, సెప్టెంబర్ 5

మహాబూబ్‌నగర్ జిల్లా షాద్‌నగర్‌లో మహిళామండలి భవనానికి శ్రీమతి శాంతిలతంటి ఇటీవల శంకుస్థాపన చేశారు.

ఆ సందర్భంలో జరిగిన ఉత్సవ సభకు జిల్లా కలెక్టర్ శ్రీ ఆదంటి అధ్యక్షత వహించారు.

షాద్‌నగర్ పంచాయతిసమితి అధ్యక్షుడు శ్రీ అమర్ షాద్ రెడ్డి కూడా ఆ సందర్భంలో ప్రసంగించారు.

మహిళామండలి అధ్యక్షులు శ్రీమతి జానకిఅమ్మాళ్ళార్య అతిథులకు అంతకు పూర్వం స్వాగతం చెప్పారు.

ముఖ్య సేవిక కుమారి కె. పద్మావతి వందనసమర్పణ చేశారు.

పంచాయతి సమితి కార్యాలయ ఆవరణలో ఆదేవాడు కొళ్ళ పెంపక సమూహాలకు కలెక్టర్ ప్రారంభోత్సవం చేశారు.

పార్లమెంటు సభ్యుని మృతికి లోక్‌సభ సంతాపం

న్యూఢిల్లి, సెప్టెంబర్ 5 (పి.టి.ఐ)

నిన్న ఇక్కడ హఠాత్తుగా గుండెపోటు కారణంగా మృతి చెందిన శ్రీ మురళీ మనోహర్ అనే పార్లమెంట్ సభ్యునికి లోక్‌సభలో తోటి సభ్యులు నివాళులు అర్పించారు.

స్పీకర్ పర్గార్ హుకుమ్‌సింగ్, సభా నాయకుడు శ్రీ పత్యాలాయణశాస్త్రి, వివిధపక్షాల నాయకులు శ్రీమనోహర్ విద్యార్థిగా చేసిన సేవలను కొనియాడారు. ప్రతిపక్షనేత అటల్ బిహారీ వాజపేయి, ప్రజాసోషలిస్టు నాయకుడు శ్రీ మధు దండవతే, సి.పి.ఎం నాయకుడు శ్రీ ఎ.కె. గోపాలన్ మొదలైన పెక్కు గ్రామాలు గుడిగండ్ల

ఆకాశవాణి

సమస్యల్ప, తత్వశాస్త్రాల పట్ల ఏదేశాల ఆసక్తి

ఆగమ శిల్పసదస్సులో లోకేశ్ చంద్ర వివరణ

కాళహస్తి, సెప్టెంబర్ 5 (పి.టి.ఐ)

శ్రేష్ఠతర జీవితం గడపడానికి ప్రజలను ఉత్తేజపరచి, వారికి నూర్గదర్శకత్వం వహించగల ప్రాచీన శిల్పకళలను రూపొందించి, పునరుద్ధరించవలసిన బాధ్యత ప్రజలదైన, ప్రభుత్వాలదైన ఉన్నదని పాండిచేరి లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ ఎస్.ఎల్. శిలం నిన్నటి రోజున ఇక్కడ చెప్పారు

అఖిలభారత ఐదవ ఆగమ శిల్ప విద్యుత్సదస్సు రెండవరోజు సభకు అధ్యక్షత వహించిన శ్రీ శిలం ఉపన్యసిస్తూ ప్రాచీన కాలంలో ప్రత్యేకంగా గ్రామీణ ప్రజల జీవితాలపై దేవాలయాల ప్రభావం అపారంగా వుండేదని వ్యాఖ్యానించారు. దేవాలయ శిల్పాలు శిల్ప ఆగమశాస్త్రములు నిరంతరం ప్రజలను ఉత్తేజపరస్తూ వారి జీవిత విధానాలకు మార్గదర్శకత్వం వహిస్తూంటాయి.

విదేశాల

"గోపాల్ కిషన్" శబ్దచిత్రం ప్రసారం

హైదరాబాద్, సెప్టెంబర్ 5

ఈనెల 8వ తేదీ గురువారం మధ్యాహ్నం 11 గంటలకు ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం నుంచి వివిధభారతిలో చిత్రధ్వని కార్యక్రమం "గోపాల్ కిషన్" అనే పేరు గల శబ్దచిత్రం ప్రసారం అవుతుంది.

ఈ కార్యక్రమం హైదరాబాదు నుంచి విన వచ్చును.

ఆంధ్రప్రదేశ్ సిట్ ఎలక్ట్రిసిటీబోర్డు

ప్రకటన

దిగువ పేర్కొన్న జిల్లాల అపరేషన్ మెయింటెనెన్స్ విభాగాలకు 3.9.1966 నుండి పేరు పర్కిలీను సరంగల్ లో కాంట్రాక్టిక స్థానం హైదరాబాద్ లో ఉండునటుగా ఏర్పాటు చేయునైనదని ఇందుమూలముగా తెలుపనైనది.

వరంగల్ జిల్లా
ఖమ్మం జిల్లా
కరీంనగర్ జిల్లా
ఆదిలాబాద్ జిల్లా

పై జిల్లాలలో ఎలక్ట్రిసిటీ బోర్డు జారీచేసే బిల్లులకు సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరాలు, ఇంకా తదితర వ్యాపారసంబంధమైన వ్యవహారాలకు సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరాలు హైదరాబాద్ మింట్ కాంపౌండు (వరంగల్) సూపరింటెండింగ్ ఇంజనీర్ అపరేషన్ పేర జరుపవచ్చును.

పై 4జిల్లాల స్టోర్సుకు వరుకులు సరఫరా చేసిన సప్లైదారులు ఇక ఈజిల్లాలకు బ్రాయవచ్చు.

(ఆర్. ఎల్. కిషన్)
సూపరింటెండింగ్ ఇంజనీరు
అపరేషన్, వరంగల్

హైదరాబాద్ మకాం
8-1-60 మింట్ కాంపౌండ్
హైదరాబాద్-22

హైద్రాబాద్ అస్బెస్టాస్ సిమెంట్ ప్రోడక్ట్స్ లిమిటెడ్
నవత్‌నగర్, హైదరాబాద్-18

నోటీసు

హైదరాబాద్ అస్బెస్టాస్ సిమెంట్ ప్రోడక్ట్స్ లిమిటెడ్ ఉద్యోగి (శ్రీ) సత్యనారాయణ, టి. నెం. 1743 కు ఇందుమూలంగా తెలియజేయునదేమనగా నీవు 2-6-1966 నుండి డ్యూటీకి గైర్ హాజరై నావు

ఉద్యోగానికి చర్య తీసుకునేలోపు నీవు 7 రోజులకంటే ఎక్కువ కాలానికి డ్యూటీకి గైర్ హాజరుకావడం కంపెనీ స్టాండింగ్ ఆర్డర్లు 19 (I) (ఇ) క్లాజుకింద అక్రమ వర్తన క్రిందికి వస్తుంది.

మీ అడ్రెస్సుపై పోస్టు మెమో పంపడమైనది. కాని బట్వాడా కాకుండా పోస్టల్ అధికారులచే తిరిగి వాపసు వచ్చింది.

ఫ్యాక్టరీ లేబరాఫీసులో 14-9-1966న ఉదయం 11 గంటలకు జరుగు విచారణకు హాజరు కావలసినదిగా ఇందుమూలముగా నిన్ను కోరనైనది.

విచారణలో సహాయంకొరకు ఫ్యాక్టరీ ఉద్యోగియైన మరెవ్వరినైనా వెంట తెచ్చుకొని రావచ్చును. ఆరోపణ రుజువు పరచటానికి హాజరు ఇరువిందిన పాత్రలను ప్రశ్నలు పరీక్ష చేయడానికి నీకు అధికారముండగలదు. నోటీసు గా లేదా వ్రాత రూపంలో నీవు నీ రక్షణ కొరకు సాక్ష్యం చూపవచ్చును.

నిర్ణీత తేదీ నాడు సమయానికి పై స్థలానికి నీవు హాజరుకాని పక్షంలో ఏక పక్షంగా విచారణ జరుగగలదు.

వాణిజ్యభూమి

బొంబాయి సూనెగింజల మార్కెట్‌లో ధరలు మరింత తగ్గుదల

బొంబాయి, సెప్టెంబర్ 5

బొంబాయి మార్కెట్ లో వంటనూనెల వాయిదా మార్కెట్ లో వర్తకం చేసే మరికొంత తగ్గాయి. వర్తకాలు అంతంత మాత్రంగా ఉన్నట్లు వార్తలు రావడం ఈ పరిస్థితికి దోహదం చేసాయి.

అముదాలు (ఏప్రిల్) 118-12 అని నెలు (ఏప్రిల్) 122-12

వేరుసెనగ (మద్రాసు) రెడీ 87-00 వేరుసెనగ మూసె రెడీ 42-25 అనిసె మూసె 35-75, ఆముదం కమర్షియల్ 27-00 బి ఎస్.ఎస్, 29-75.

బొంబాయి మార్కెట్లు

బులియన్ మార్కెట్

వెండి (996) 836-000 (916 868-00 14 క్యారట్లు బంగారం 82-00 బంగారం (అధికారికంగా) 189-00 (పదిగ్రాములు) సవరన్ 118-00.

పత్తిమార్కెట్

బొంబాయి పత్తి వాయిదా మార్కెట్ లో వ్యాపారం ఏమీ జరుగ లేదు.

హైదరాబాదు స్టాక్ ఎక్స్ఛేంజ్

హైదరాబాద్, సెప్టెంబర్ 5

హైదరాబాదు స్టాక్ ఎక్స్ఛేంజిలో ఈ వారం వ్యాపారం మందకొడి ధోరణిలో ప్రారంభమై లేరాలు ఏమీ జరగ లేదు.

ముగింపు ధరలు సెప్టెంబరు 5

అర్జెంటీనా వాటాల జాబితా,-

కెక్ సైయిల్స్: అజమ్‌జాహి మిల్స్ 48-00 డి.వి ఆర్. 72-50 ఎమ్.ఎస్ కె 1-87 సిరి సిల్క్ 6-62; ఉస్మాన్ పాషా మిల్స్ 80-00 మూసీ లండ్రీ 10-00 ఎమ్మిగనూరు స్పిన్నింగ్ 100-00 తుంగా బద్రా స్పిన్నింగ్ 10-00 సెవెన్ హిల్స్ 100-00 ఎలియా స్పిన్నింగ్ 7-50 ఆంధ్రాబాటన్ 100-00

పేపర్స్: సిర్పూర్ పేపర్స్ 12-12 సుగర్స్: నిజామ్ సుగర్స్ 50-00

కెమికల్స్: కెమికల్ అండ్ ఫార్మ్ స్యూటికల్స్ 16-00 కెమికల్ ఫిల్మ్స్ లిమిటెడ్ 8-87 బయోకెమికల్ అండ్ సింథెటిక్స్ 8-40 కోరమాండల్ ఫెర్టిలైజర్స్ 9-12;

మిశ్రమజాబితా:- సింగరేణి కాలరీస్ 8-40, వజీర్ సుల్తాన్ టొబాకో 67-00 తుంగభద్రా అండస్ట్రీస్ 11-50, రోలర్ ఫ్లోర్ 5-75, ఆంధ్ర పాస్ సిమెంట్స్ 50-00, హైదరాబాదు పోటరీస్ 12-00, వస్త్ర మిల్స్ సిమెంట్స్ 92-00, డెక్కన్ టెక్స్ టైల్స్ 95-50. డెక్కన్ టేబర్స్ కొంతభాగం తెలిపింది 60-00 ఆటోఫిన్ లిమిటెడ్ 46-00, ఉషా రిఫ్రిజిరేషన్ 10-00.

ఇంజనీరింగ్:- అల్విన్ మెటల్స్ 11-37. మోపెడ్స్ ఇండియా 10-00 ఆంధ్రపౌండ్రి 18-00.

గవర్నమెంట్ సెక్యూరిటీలు:-ఆంధ్రప్రదేశ్ రుణాలు 4 3/4 శాతం (1976) 88-00, 4 1/2 శాతం (1974) 88-00 4 1/4 శాతం (1970) 88-00, 4 1/4 శాతం (1972) 88-00, 4 శాతం (1967) 94-00, (1968) 94-00, (1969) 92-00, (1971) 86-00, 5 1/2 శాతం (1977) 98-00.

హైదరాబాదు సెట్ రుణాలు 4 శాతం (1937) 97-00 (1968) 97-00. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బాండు 4 1/4 శాతం 1970 92-00, 4 3/4 శాతం (1976) 94-00, 5 శాతం (1976) 93-00.

డిబెంచర్లు:- తుంగభద్రా ఇండస్ట్రీస్ 7 శాతం (1974) 100-00.

ప్రిఫరెన్స్ షేర్లు:-

నిజామ్ సుగర్ 5 శాతం 17-58 నిజామ్ సుగర్ 4 శాతం 14-02 సిర్పూర్ పేపర్ 6 శాతం 81-00 వజీర్ సుల్తాన్ 7 శాతం 94-00 సిరిసిల్క్ 6 శాతం 125-00. వస్త్ర మిల్స్ సిమెంట్స్ 9.5 శాతం 92-50 ఎమ్మిగనూరు స్పిన్నింగ్ 9.5 శాతం 100-00 మూర్ మార్కెట్ 9.5 శాతం 10-00. పెన్‌గన్ టెక్స్ టైల్స్ 9.5 శాతం 100-00. ఆంధ్రాఫౌండ్రి 9.5 శాతం 10-00. తెలంగాణా స్పిన్నింగ్ 9.5 శాతం 10-00, విజయా స్పిన్నింగ్ 9.5 శాతం 100-00, ఆంధ్రాబాటన్ 9.5 శాతం 100-00.

రైట్లు:-

ఎన్.ఎస్. రైట్లు 5 శాతం 210-00 ఎన్.ఎస్. రైట్లు 6 శాతం 420-00.

నగర మార్కెట్

హైదరాబాదు, సెప్టెంబర్ 5

రేటు ధరలు:-

అముదాలు 185-00,
ఆముదం 81-00
వేరుసెనగ 167-00.
వేరుసెనగ మూసె 48-50,
వేరుసెనగ పిట్టు 44.00.

మద్రాస్ స్టాక్ ఎక్స్ఛేంజ్

మద్రాసు, సెప్టెంబర్ 5

మద్రాసు స్టాక్ ఎక్స్ఛేంజిలో ఈ వారం వ్యాపారం వెడు పరిమితంగా ప్రారంభమై కొన్ని ముఖ్యమైన కంపెనీల వాటాలలోనే లేరాలు జరిగాయి. ధోరణి క్రమబద్ధం, లేకుండా కూడింది:

సుగర్స్‌లో దక్కన్ సుగర్స్ వాటాల ధర 5 శాతం పెరిగింది.

పాటరీస్‌లో కొచ్చిన్ మలబార్స్ వాటాలలో 5 శాతం తగ్గింది

మిశ్రమజాబితాలో అల్యూమినియమ్ ఇండస్ట్రీస్ వాటాలధర 5 శాతం మెట్టూరు కెమికల్స్ వాటాలధర 10 శాతం తగ్గాయి. అశోక్ లీల్యాండ్స్ వాటాలు ధరలో మార్పులేకుండానే నేమల మారాయి.

ముగింపుధరలు (సెప్టెంబరు 5)

వాయిదాజాబితా.-

దక్కన్ సుగర్స్ 6-50 బూమాటున్స్ 2-06, కొచ్చిన్ మలబార్స్ 8-70 కిర్లోస్కర్ బ్రదర్స్ 28-12 కొత్తగూడెం 8-40, పెరియకరమలై 4-67, లక్ష్మి 95-54, మదుర 82-25, సౌత్ ఇండియా విస్కోస్ 108-50 తిరువాన్కూరు రేయాన్స్ 18-25 అల్యూమినియమ్ ఇండస్ట్రీస్ 17-40. అశోక్ లీల్యాండ్స్ 5-65. బాల్మియా సిమెంట్స్ 18-15, ఇండియా సిమెంట్స్ 5-27, మెట్టూరు కెమికల్స్ 9-75.

బొంబాయి మార్కెట్

సోమవారం, 5-9-1966

వెండి రెడి	866-00
బంగారాలు	825-00
వుదీన	95-00
పాదరసం	78-00
కర్పూరం	26-00
మిరియాలు	228
కొబ్బరి నూనె	48-00
నూనెగింజలు రెడి	
వేరుసెనగ పెద్దవి	92-00
నిజాం	98-00
కోరమాండల్ రెడి	100-00
అనిసె చిన్నవి	71-00
అనిసె పెద్దవి రెడి	75-00
అనిసె నూనె రెడి	35-50
అముదాలు (మద్రాస్)	68-00
అముదాలు పెద్దవి	62-00
వేరుసెనగ నూనె	42-50
ఆముదం (మొదటి)	81-50
ఆముదం (రెండవ)	27-25

మరి ఆరునెలలపాటు వక్ఫ్‌బోర్డు రద్దు

హైదరాబాదు సెప్టెంబర్ 5 (పిటిఐ)

ఆంధ్రప్రదేశ్ వక్ఫ్‌బోర్డు మరి ఆరు నెలల పాటు రద్దయి ఉంటుందని మంత్రి శ్రీ అహమదలీఖాన్ చెప్పారు.

మొదట్లో 3 నెలలపాటు బోర్డుమరద్దు చేసారని, సెప్టెంబర్ 3వ తేదీతో ఆ కాలపరిమితి పూర్తి కావడంతో రాష్ట్ర ప్రభుత్వం బోర్డును మరి ఆరు నెలలు రద్దుచేసిందని శ్రీ అహమదలీఖాన్ చెప్పారు.

నల్లగొండ కలెక్టరుకు జనసంఘం శాఖ విజ్ఞాపన పత్రం

నల్లగొండ, సెప్టెంబర్ 5

భారతీయ జనసంఘం నల్లగొండ పట్టణ కమిటీ అధ్యక్షుడు (శ్రీ) మిడుదపల్లి విశ్వనాథం కార్యదర్శి (శ్రీ) ఇనుగుర్తి లక్ష్మణస్వామి సభ్యులు (శ్రీ) యడుగులు పి చంద్రశేఖర్ రెడ్డి, యిద్దరు మంగళవారం ఉదయం గత ఆగస్టు 28న జరిగిన కలెక్టరును కలుసుకొని గవర్నరుకు అందజేయవలసినదిగా కోరుతూ విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు

జీవితావసర వస్తువుల ధరల పై అమ్మకం పన్ను, ఎక్సైజ్ సుంకాలను రద్దుచేయాలని. అత్యవసర పరిస్థితి ప్రారంభానికి పూర్వం ఉన్నస్థాయిలో ధరలను తగ్గించాలని. ఆహార కార్పొరేషన్ ప్రభుత్వంనిర్ణయించిన ధరలకే ధాన్యాలు విక్రయించాలని. అవసర మండలాలను రద్దు చేయాలని విజ్ఞాపన పత్రంలో కోరారు. ప్రజాశాంతి సంఘాన్ని రద్దు చేయాలనికూడా కోరారు.

జీవన వ్యయ సూచికనుబట్టి కరువు భత్యాన్ని హెచ్చించాలని, కరువు భత్యంలో కొంతభాగాన్ని వస్తువులరూపేణా అందజేయాలని అభ్యర్థించారు.

కొంతకాలంపాటు విద్యుచ్ఛక్తి ఖరీదు సంవత్సరమురు. ఉక్కు కేవలంలో ఎక్కువగా కేంద్రీకరించాలని ప్రభుత్వరంగాన్ని ప్రవేశపెట్టాలని ప్రభుత్వానికి పూర్తిగా స్వస్తిచెప్పాలని కూడా అభ్యర్థించారు.

సమాజ విజ్ఞానాశాస్త్ర పాఠ్యపుస్తకాలు, భారతదేశపు సమాజ శాస్త్ర బోర్డు వంటివాటిని రద్దుచేయడంద్వారాను, వ్యయకర్చువిద్యారాను దుబారాతగ్గించాలని మిక్కుటంగాఉన్న వివిధ విచారణ సంఘాలు ఆయోగాల సంఖ్యతగ్గించాలనీ, ఎగువసభలను రద్దుచేయాలని విజ్ఞాపనపత్రంలో కోరారు.

గోవాన్ని నిషేధించాలని, అమోనియా మొదలైన రసాయనిక ఎరువులపై కంట్రోలుతొలగించాలని సాగుకు యోగ్యమైన బంజరుభూములు సహకార సంఘాలకు కౌలుకు పేదప్రజలకు పట్టాలుచేయాలని అదనపుశిస్తుచట్టాన్ని రద్దుచేయాలనికూడా అభ్యర్థించారు.

క్షయరోగులులేని దేశం

బంగళూరు, సెప్టెంబర్ 5 (యు.ఎన్.ఐ)

క్షయరోగులులేని ప్రపంచంలోని కొన్నికొన్ని దేశాలలో నిరాలియోన్ ఒకటి. ఇది పశ్చిమ ఆఫ్రికాలో ఉన్న సమయం వివరాలు పాఠకులకు తెలిపే ఉంటుంది.

కామన్‌వెల్త్ సభ

(వరుసటి తరువాయి)

దలదృష్ట్యా ఈవిధంగా అధ్యక్షస్థానం నుండి తప్పుకోవాలని నిశ్చయించుకున్నారని ప్రకటన అభిప్రాయాలను నిర్మొహమాటంగా చెప్పి గట్టిగా వాదించడానికి అవకాశాలకోసం ఆయన ఈ నిర్ణయంగైకొన్నారని తెలిసింది.

ఆయాసస్మిత్ ప్రభుత్వాన్ని తొలగించడానికి బలప్రయోగానికి పూనుకోవాలని సూచనను తాను ఇప్పటికీ వ్యతిరేకిస్తున్నట్లు శ్రీ సల్వన్ ఈ సమావేశానికి చెప్పారలచుకున్నారు.

రేపు గక్కడ ప్రారంభంకానున్న కామన్వెల్త్ సమావేశంనుండి జాంబియా వాకౌట్ చేయడం తప్పుకోవచ్చని ఇక్కడి రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

జాంబియా అధ్యక్షుడు కెన్నెత్ కౌండా ఇక్కడికి రాకుండా ఉండేశ పూర్తిగా స్వదేశంలోనే ఉన్నారు.

జాంబియా ప్రతినిధి వర్గం ఈసమావేశంలో మూడు ప్రశ్నాన్నాయి ప్రతిపాదనలను ప్రవేశపెడుతుందనీ ఈ ప్రతిపాదనలలో ఏవిధ ప్రతిపాదనయినా ఈ సమావేశం ఆమోదించని పక్షంలో కామన్వెల్త్ నుండి జాంబియా వైదొలగుతుందని కన్నెత్ కౌండా ప్రకటించారు.

ఆయాసస్మిత్ ప్రభుత్వాన్ని బలప్రయోగం ద్వారా కూలద్రోయాలనే ప్రతిపాదన కూడా ఈ ప్రతిపాదనలలో కలదని బలప్రయోగానికి బ్రిటన్ అంగీకరించదని మరికొన్ని దేశాలవారు కూడా అంగీకరించరు. కాబట్టి ఈప్రతిపాదన విగిపోవచ్చని. ఈ ప్రతిపాదన విగిపోతే జాంబియా వాకౌట్ చేయడం తప్పదని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

రోర్కెల సాధనకై ప్రత్యక్ష చర్య

దేవాలయ ఎగ్జిక్యూటివ్ అధికారుల నిర్ణయం

వెలూరు, సెప్టెంబర్ 5 (పిటిఐ)

దేవాలయ ఎగ్జిక్యూటివ్ అధికారుల కోరికలను ప్రభుత్వం వెంటనే తీర్చని పక్షంలో ప్రత్యక్ష చర్యకు పూనుకోవాలని నిన్నటిరోజున ఇక్కడ జరిగిన వెలూరుజిల్లా దేవాలయ ఎగ్జిక్యూటివ్ అధికారుల సమావేశంలో నిర్ణయించారు. కార్యాచరణ సమితిని ఏర్పాటు చేశారు.

లోయర్ డివిజన్ గుమాస్తాలకు గల విద్యార్హతలను తొలిగి పెక్కు ఇతర కార్యనిర్వాహకులకుకూడా నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం సౌకర్యాలను తక్కువ జీతాలను వారికి ఇవ్వజూపారని ఎగ్జిక్యూటివ్ అధికారులు చెప్పారు.

1954వ సంవత్సరానికి పూర్వం ఈ ఉద్యోగాలకు నియమించిన వారికి ఇంక్రిమెంట్లు, ప్రమోషన్లు బాగా కూడు ఫండ్ సౌకర్యాలు మొదలైనవేవీ ఇవ్వలేదు. క్రమబద్ధంగా నియుక్తులైన ఎగ్జిక్యూటివ్ అధికారులు ఉన్నప్పటికీ పెద్ద దేవాలయాలలో ఇతర పనుల నిమిత్తం దేవాదాయశాఖ కమిషనరుదిని నియోగిస్తూందని ఎగ్జిక్యూటివ్ అధికారులు చెప్పారు. ఎగ్జిక్యూటివ్ అధికారులకు ప్రమోషన్లను ఇవ్వడానికి బదులుగా పెద్ద పదవులకు ఇతరులను నియమిస్తున్నట్టు వారు తెలిపారు.

జీవన వృత్తికై చేనేతకార్మికుల అభ్యర్థన

పరకాల, సెప్టెంబర్ 5

చేనేత పరిశ్రమ ప్రస్తుత దుస్థితిని, చేనేత పారిశ్రామికుల దయనీయస్థితిని పట్టణ చేనేతకార్మికుల కార్యవర్గ సమావేశంలో అధ్యక్షుడు (శ్రీ) పిల్లలమర్రి చిన నరసింహం వివరించారు. ప్రసంగించారు పలువురు చేనేత పారిశ్రామికులు అభిప్రాయాలు చర్చలలో పాల్గొన్నారు

చేనేత వస్త్రాలు నేలల తరబడి నిల్వవుండడం వల్ల సహకార సంఘాలు చేనేత పనివారికి పనులు చూపలేక పోతున్నాయని అందువల్ల పెక్కుమంది జీవనోపాధిలేక వస్త్రాలుఅమ్ముకొని పస్తులు ఉండవలసి వస్తుందని ఆవేదనలు వ్యక్తం చేసారు. ప్రభుత్వం వెంటనే హోయా చర్యలు అమలు జరపాలని ఈ సమావేశంలో విజ్ఞప్తి చేశారు. చేనేత పనివారికి జీవన భృతి కల్పించాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

సహకార సంఘాలకు కావలసిన రిబేటు పూర్తిగా వెంటనే విడుదల చేయాలని, వస్త్రపు నిల్వలు విడుదల చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని అక్కడాది చేనేత కిటు కాలవారికి నిరుద్యోగస్థితికి కొనిరావడానికి దోహదం కలిగిస్తున్న మరమగ్గాల ప్రవేశాన్ని నిషేధించాలని మిల్లుల ఉత్పత్తిని తగ్గించి చీరెలు ధోవతులు మొదలైన వస్త్రపు రకాలు చేనేతని చేనేతకార్మికులకు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

రైల్వే ఆస్తుల రక్షణ ఏర్పాట్ల పరిశీలనకు ఉన్నతాధికారసంఘం

లోక్‌సభలో రైల్వేమంత్రి యస్. కె. పాటిల్ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 (పిటిఐ)

రైలుమార్గాలు, రైల్వే ఆస్తులు వాటిలా ఏర్పాట్లు, రైల్వే రక్షణ దళం పని చేస్తున్న విధానాలు పరిశీలించడానికి ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించినట్టు కేంద్ర రైల్వేశాఖ మంత్రి శ్రీ యస్. కె. పాటిల్ నేడు లోక్‌సభలో ప్రకటించారు.

రైల్వేశాఖ స్టేట్ మంత్రి శ్రీ రామ్ సుభాగ్ సింగ్ ఈ సంఘానికి అధ్యక్షులు

రైల్వే ఆస్తి నష్టం కలగకుండా చర్యలు సమాధానమిస్తూ శ్రీ పాటిల్ పై విధంగా ప్రకటించారు.

ఈ సంఘంలో సభ్యుల పేర్లను త్వరలో ప్రకటిస్తామని శ్రీ పాటిల్ చెప్పారు.

రైల్వేఆస్తిని నష్టపరచడం క్రమంగా హెచ్చవుతున్నదని, రైల్వేలకు ఆస్తి ఒక వర్గానికి చెందినఆస్తి కాదని, అది మోక్షానికి చెందిన ఆస్తిఅని ఈ సమస్యను అమూలాగ్రం పునఃపరిశీలించి అవసరమైన చట్టాలను రూపొందించవలసివున్నదని రైల్వేశాఖ ఆస్తిని నష్టపరచేవారిని కనిపించినంతోటనే కాల్చివేయాలని శ్రీ పాటిల్ అన్నారు.

కొన్ని చోటల దర్యాప్తుకు పంపించిన అధికారులు ప్రస్తుతం రైల్వేరక్షణ దళాలకు లేవు కాబట్టి రైల్వే రక్షణ దళాలకు ఈ అధికారాలను విస్తరించవలసియున్నదని బిల్లును ప్రవేశపెట్టారు కాంగ్రెసుసభ్యులు ఈ బిల్లుపట్ల హర్షం ప్రకటించారు.

ప్రజలను ఇబ్బందిపెట్టి వారిపైన దౌర్జన్యం చేయడానికి వీలుగా ఈ బిల్లు ఉపయోగపడవచ్చునని ప్రతిపక్ష సభ్యులు నందేహం వెలిబుచ్చారు.

గోదావరికి తిరిగి వరదలు

రాజమండ్రి, సెప్టెంబర్ 5 (వి. టి. ఐ)

గోదావరికి ఈ వర్షాకాలంలో రెండవసారి వరదలు వచ్చాయి. గడిచిన 24 గంటలలో గోదావరి నీటి మట్టం రాజమండ్రివద్ద 10 అడుగులు పెరిగినది.

ఖాజీపేట-బల్లార్షా రైలు మార్గానికి గండ్లు: రాకపోకలకు ఆటంకం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికింద్రాబాద్, సెప్టెంబర్ 5

ఖాజీపేట-బల్లార్షా రైలు మార్గం మీద భారీ వర్షాలు కురవడం వల్ల గండ్లు పడ్డాయని అధికారులు తెలిపారు. సికింద్రాబాద్ నిజామాబాద్ పూర్ కాగజ్‌నగర్ వద్ద రాజాపేట్ స్టేషన్ వద్ద రైలుమార్గం తెగిపోయినట్టు తెలిసింది.

ఈ కారణంగా ఈ రూట్లలో మార్గాన్ని రాకపోకలు జరిపే రైళ్ళ మార్గాలను ఈ క్రింది విధంగా మార్చామని సికింద్రాబాద్ లోని మధ్య రైల్వే డివిజనల్ మేనేజరు తెలియజేశారు.

నిన్న మద్రాసునుండి బయలుదేరిన మద్రాస్-ఢిల్లీ జనతా ఎక్స్‌ప్రెస్ మద్రాసు మ్యాడిల్ వద్దనే ఎక్స్‌ప్రెసులు సికింద్రాబాద్‌కుపంపి బాడీ ధోడ్, మన్మాడ్, ఇటార్సీ స్టేషన్ మీదుగా ఢిల్లీ వెళుతాయి.

నేడు మద్రాసు నుండి బయలుదేరిన మద్రాసు-ఢిల్లీ ఎయిర్ కండిషన్డ్ డీలక్స్ ఎక్స్‌ప్రెస్ విజయవాడ ఖాజీపేట సికింద్రాబాదు, బాడీ ధోడ్ మన్మాడ్ ఇటార్సీల మీదుగా వెళ్ళుతుంది

నేడు ఉదయం ఖాజీపేట నుండి బయలుదేరిన ఖాజీపేట-వార్ధా పాసింజర్ అసిఫాబాద్ రోడ్ స్టేషన్ వద్ద ఆగిపోయి అక్కడినుండి ఖాజీపేటకు తిరిగి వస్తుంది

హైదరాబాదు నుండి నేడు బయలుదేరిన హైదరాబాదు భాగ్‌పూర్ పాసింజర్ కూడా అసిఫాబాద్ రోడ్ వరకే వెళ్ళి తిరిగి హైదరాబాదుకు వస్తుంది

నేడు వార్ధానుండి బయలు దేరిన వార్ధా ఖాజీపేట పాసింజర్ సిర్పూర్ కాగజ్‌నగర్ వద్ద రాజాపేట్ స్టేషన్ వద్ద రైలుకట్ట తెగిపోయినదని తెలిసింది. కాగజ్‌నగర్ వరకే వచ్చి తిరిగి వార్ధా వెళ్ళిపోతుంది

భాగ్‌పూర్-హైదరాబాద్ పాసింజర్ సిర్పూర్ కాగజ్‌నగర్ వరకే వచ్చి అక్కడినుండి తిరిగి భాగ్‌పూర్‌కు వెళ్ళిపోతుంది.

నేడు రేపు హైదరాబాద్-ఖాజీపేట ఖాజీపేట-హైదరాబాద్‌ల మధ్య నడిచే ఎక్స్‌ప్రెస్ రైలు కాన్సిల్ చేయబడ్డాయి.

హైదరాబాద్ - ఢిల్లీ రైలుకూ, మద్రాసు-ఢిల్లీ రైలుకూ ఖాజీపేటవద్ద కలిపే లోపాలు ఈ రోజు రేపు కూడా రద్దుచేశారు.

తెగిపోయిన రైలుమార్గాల మరమ్మత్తు జరుగుతున్నది.

ఇతర పక్షాలలో ఎన్నికల సర్దుబాట్లకు రిపబ్లికన్ పార్టీ నిర్ణయం

హైదరాబాద్, సెప్టెంబర్ 5

రాష్ట్రంలో రిపబ్లికన్ పార్టీ 50స్థానాలకు పోటీ చేస్తుందని కొన్ని పత్రికలలో పడిన ప్రకటన నిరాధారమని, గుడివాడలో జరిగిన రాష్ట్రకార్యవర్గ తరువాత డాక్టర్ వాసిలాగేశ్వరరావును ఇతర పార్టీలతో ఎన్నికల సర్దుబాటు, సంప్రదింపులు నెరపడానికి అధికారమిచ్చినట్లు రాష్ట్రపార్టీ అధ్యక్షుడు కార్యదర్శి శ్రీ ఇ.వి. చిన్నయ్య ఒక ప్రకటనలో తెలియచేశారు.

కొత్తగూడెంలో 40 మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి

హైదరాబాద్, సెప్టెంబర్ 5

కొత్తగూడెంలోని పర్యాల్ విద్యుచ్ఛక్తి కేంద్రం ప్రథమదశ క్రింద పర్యాలచిన మెగావాట్ల విద్యుత్పాదక యంత్రం పనిచేయడం ప్రారంభించింది.

రాష్ట్రంలోని విద్యుచ్ఛక్తి కొరతను తీర్చడానికి మొదటి భారంలో ఈ విభాగానికి ప్రారంభోత్సవం చేశారు తరువాత సెప్టెంబర్ 1వ తేదీ నుండి దీనిని లోగ్గు చేయడంద్వారా పనిచేస్తున్నారు అప్పటి నుండి ఇది 40 మెగావాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేస్తున్నది.

రెండవ విభాగం వచ్చే నెలలో పని చేయడం ప్రారంభిస్తుందని భావిస్తున్నారు ఈ ప్రాజెక్టుకు ప్రపంచ బ్యాంకు ఆర్థిక సహాయం చేస్తున్నది. దీని రెండవదశలో ఒక్కొక్కటి (60 మెగావాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయగల మరో రెండు విభాగాలను కూడా నెలకొల్పుతారు.

రాష్ట్రపర్యటనలో వాజ్‌పేయి రాక

హైదరాబాద్, సెప్టెంబర్ 5 (యు.ఎన్.ఐ)

రాష్ట్రంలో 8 రోజులపాటు పర్యటించడానికై భారతీయ జనసంఘ్ పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎ. బి. వాజ్‌పేయి నేడు ఇక్కడికి వచ్చారు. శంషాబాద్ విమానాశ్రయంవద్ద ఆయనకు జనసంఘ కార్యకర్తలు ఘనస్వాగతం ఇచ్చారు.

శ్రీ వాజ్‌పేయి తర్వాత వరంగల్‌కు వెళ్ళారు. ఈ పర్యటనలో ఆయన కొన్ని నిధులు సమర్పిస్తారు. ఈ సందర్భంలో శ్రీ వాజ్‌పేయికు 5 లక్షల రూపాయలనిధిని సమర్పించడానికి జనసంఘ్ నిర్ణయించింది.

మీకుటుంబ ఆరోగ్యముకోసం విటమినులు మరియు ఖనిజములు అవశ్యకం.

ఇవి చాలినన్ని వారికి లభించుచున్నవా?

క్రొత్త విమ్‌గ్రన్ మల్టిపుల్ విటమినులు-ఖనిజముల బిళ్లలు!

విటమినులు మరియు ఖనిజముల లోటు మీ కుటుంబ ఆరోగ్యమును పాడుచేయును. అలసట, జబుబు, ఆకలి మందం, నీరసము, చర్మవ్యాధులు మరియు వర్ణ అబ్బులు...ఇవి. ముఖ్యావశ్యకమైన విటమినులు మరియు ఖనిజముల లోటు వల్ల సామాన్యంగా సంభవించుచుండును.

బహు జాగ్రత్తమైన శ్రద్ధతో యోచించి తయారుచేయబడు ఆహారములందు సహితము ఇంకా ఈ విటమినులు, ఖనిజములను గురించి తరుచు లోపం కలుగును. మనమైన, పుష్టికర ఆహారమంతయు సంతులితమైన ఆహారము కానేరదు. అనేక విధాల ఆహారములందు విటమినులు ఖనిజముల లోటు వుండును. అట్టి సందర్భంలో మీ కుటుంబము ముఖ్యావశ్యకమైన విటమినులు, ఖనిజములు అన్నియు — సరియైన మోతాదులలో పొందుచున్నారని మీరు ఎట్లు నిర్ధారణ చేసుకోగలరు?

మీ కుటుంబములో ప్రతి ఒక్కరికిన్ని ఈ ముఖ్యావశ్యకమైన పుష్టికర పదార్థములను వారికి కావలసిన మోతాదులలో రూఢిగా లభించుచుండుటకు వారికి విమ్‌గ్రన్ — స్క్విబ్ మల్టిపుల్ విటమినులు - ఖనిజముల బిళ్లలను ఇవ్వండి. రోజుకి ఒక్కటి ఈ ఆరోగ్యకరమైన అలవాటును నేటి నుండియే ఎందుకు ప్రారంభించగూడదు?

విమ్‌గ్రన్‌తో పదకొండు ముఖ్యమైన విటమినులు, ఎనిమిది ఖనిజములు సరియైన మోతాదులలో వున్నవి. ఎఱ్ఱని రక్తకణములను వృద్ధి పరచి, శక్తిని కలిగించుటకు ఐరన్, ఎముకలను, పళ్లను దృఢముగా నుంచుటకు కాల్షియమ్, జబుబును నిరోధించే శక్తిని బలపరచుటకు విటమిను సి, మంచి నేత్ర దృష్టికి మరియు ఆరోగ్యవంతమైన చర్మమునకు విటమిను ఎ, ఆకలిని పుట్టించి ఆంతర్యశక్తిని పెంపొందించుటకు విటమిను బి 12, అంతేగాక మీ కుటుంబ ఆరోగ్యము నిమిత్తం అవసరమైన ఇంకా యితర ముఖ్యమైన పుష్టికర పదార్థములు గలవు.

విమ్‌గ్రన్ ఒక్క బిళ్ల ఖరీదు సుమారు 13 పైసలు మాత్రమే. మీ కుటుంబ ఆరోగ్యము కోసం నిజంగా బహుస్వల్ప ఖర్చు. ఈ దినమే విమ్‌గ్రన్ కొనండి - ప్రతి దినమూ విమ్‌గ్రన్ తీసుకోండి.

విమ్‌గ్రన్®

విమ్‌గ్రన్ ఒక్క బిళ్లే దినమునకు మీకు పుష్టికరం

SQUIBB SARABHAI CHEMICALS

Shilpi SC-256 Tel

5 1/2 శాతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ఋణం, 1978 కొరకు

పెట్టుబడి పెట్టండి

విడుదల

లోక్‌సభ కదలి వెళ్ళడానికి జనసంఘ సభ్యుని నిరాకరణం

సభా సమావేశం అరగంట వాయిదా

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 (పి. టి. ఐ)

జనసంఘ్ సభ్యుడు స్వామి రామేశ్వరానంద్ నేడు లోక్‌సభలో స్పీకరును ధిక్కరించి అదే పనిగా నినాదాలు చేసిన కారణంగా సభా కార్యక్రమాన్ని మధ్యలో నిలిపివేసి సమావేశాన్ని అర గంటసేపు వాయిదా వేయవలసి వచ్చింది.

సభా కార్యక్రమానికి అంతరాయం కలిగించడమే కాక గోవధకు వ్యతిరేకంగా పార్లమెంటు భవనం వెలుపల జరుగుతున్న ప్రదర్శనగురించి స్వామి రామేశ్వరానంద్ సభలో ప్రస్తావించారు. సభా కార్యక్రమానికి అంతరాయం కలిగించవద్దని స్పీకరు పలుమారు అభ్యర్థించినా, హెచ్చరించినా ప్రయోజనం లేకపోయింది. తనను ధిక్కరించినందుకు సభనుండి బయటకు వెళ్ళిపోవాలని శ్రీ రామేశ్వరానందును స్పీకర్ ఆదేశించారు. దానికి ఆయన నిరాకరించారు.

స్పీకర్ ఆదేశాలను పాటించవలసిదనని సదరు చెప్పిన అభ్యర్థనలనీవంటి ప్రతిపక్షపాయకులను కూడా ఆయన కవరుకున్నారు.

కాంగ్రెస్ సభ్యులు పెద్దగా గొడవ చేస్తున్న సందర్భంలో "నన్ను కాల్చి వేయండి లేదా చంపివేయండి అంతేగాని నేనుమాత్రం బయటకుపోను" అని స్పీకర్‌కు స్వామి రామేశ్వరానంద్ అండిశంగా చెప్పారు.

"గోమాతాకీ జై" "గోహత్యారికా నాశ్ హో" "గోవధకుప్రాణదండ ప్రభుత్వ నాశ వంశ వాలి") అని స్వామి రామేశ్వరానంద్ నినాదాలు చేసారు.

స్వామి రామేశ్వరానంద్ వ్యాఖ్యానాలను వ్రాసుకోవద్దని పత్రికావిలేకరులకు సూచించబడింది.

స్పీకర్ మాటను ఖాతరు చేయకుండా స్వామి రామేశ్వరానంద్ ఇంకామాట్లాడుతూ నేలపైన కూర్చున్నప్పుడు. చేటి నుండి ఈసారి సమావేశాలకు ఆయన హాజరుకారాదని స్పీకర్ తెలిపి తిర్మానాన్ని సభావాయకుడు ప్రవేశపెట్టారు.

తిర్మానాన్ని వోటింగ్‌కు పెట్టారు. ఇప్పుడైనా సభనుండి వెళ్ళవలసినదని స్వామి రామేశ్వరానంద్‌ను స్పీకర్ కోరారు. కాని మధ్యమధ్యలో వ్యాఖ్యానాలు చేస్తూ సభ్యుడు తన స్థానంనుండి కదలలేదు.

స్వామి రామేశ్వరానంద్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్ సభ్యులు కేకలు వేయడంతో సభ లో గందరగోళం పెరిగింది. మార్షల్‌ను పిలిపించవలసివచ్చింది. పిలిపించేదిలు కొద్దిసేపు సమావేశాన్ని వాయిదా వేయడం మంచిదని ఎస్. ఎస్. పి. శ్రీ రామ్‌సేవక్ యాదవ్ సూచించారు. అ విధంగా అయితే పెద్ద రభసకాకుండా చూడవచ్చునని ఆయన అన్నారు.

కొంతమంది ప్రతిపక్ష సభ్యులు (శ్రీ యాదవ్ సూచనను బలపరచగా స్పీకరు అరగంటసేపు సమావేశాన్ని వాయిదా వేసారు.

సభ మళ్ళీ సమావేశమైనప్పుడు స్వామి రామేశ్వరానంద్ తన స్థానంలో లేరు.

నవభారతదేశాన్ని నిర్మించగల పార్టీ కాంగ్రెస్ ఒక్కటే

అహ్మదాబాద్ సభలో

రక్షణ మంత్రి చవాన్ ప్రకటన

అహ్మదాబాద్, సెప్టెంబర్ 5 (పిటిఐ)

దేశం అర్థికాభివృద్ధిని సాధించి జాతీయ సమైక్యత సాధించడంద్వారా అధునిక భారతదేశాన్ని నిర్మించగల సామర్థ్యం ఒక కాంగ్రెస్ పార్టీకే కలదని రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ నిన్న ఇక్కడ అన్నారు.

దేశంలోని వివిధ రాజకీయ పార్టీల ప్రణాళికలు, కార్యక్రమం అమలుకోసం అహ్మదాబాద్ లాయర్ అసోసియేషన్ అఫ్ కామర్స్ వారు ప్రముఖ రాజకీయ నాయకుల ప్రసంగాలు ఏర్పాటు చేశారు. ఈ ఉపన్యాసాలలో ఒక భాగంగా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం గురించి ప్రసంగిస్తూ శ్రీ వై. బి. చవాన్ పై విధంగా అన్నారు.

బియ్యం దొంగరవాణా నిరోధానికి చర్యలు

అనంతపురంజిలాకలక్టర్ ప్రకటన

అనంతపురం, సెప్టెంబర్ 4

అనంతపురం జిల్లామండి మైమార్ రాష్ట్రంలోకి దొంగరవాణాగా బియ్యం రవాణా కాకుండా నిరోధించే నిమిత్తం సంబంధిత పోలీసిదళాలను ఏర్పాటుచేసినట్లు జిల్లా కలక్టర్ శ్రీ వి. వాకాయణరావు పత్రికావిలేకరులగోష్ఠిలో తెలిపారు.

ఇటీవల వర్షాలుపడినందువల్ల ఇప్పుడు మంచినీటి కొరతలేదని, పశుగ్రాసం కూడా తగినంత లభ్యమవుతున్నదల అయన చెప్పారు. కొన్న గోధుమనికోటా సరిగానే అందుతున్నది. రాష్ట్ర ప్రభుత్వంనుండి బియ్యం కూడా కోటా ప్రకారం లభించేటట్లుచేయడానికి యత్నించడం జరుగుతుందని ఆయన చెప్పారు.

కదిరిబాబూళా ఆకలిచావులుగురించి ప్రశ్నించగా కోర్టువక్కుడు శ్రీ భగవాన్ దాస్ చెప్పినదానికంటె మరేమీ వివరించ అవసరంలేదని ఆయన చెప్పారు. విశాఖపట్నానికి వచ్చిన 200 టన్నుల గోధుమ కదిరి బాబూళాకు పంపడం జరిగినదని కలక్టర్ చెప్పారు.

ఆర్థిక మంత్రి తాండూరు పర్యటన

హైదరాబాద్, సెప్టెంబర్ 4

ఆర్థిక, పరిశ్రమల శాఖా మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి సెప్టెంబరు 11వ తేదీన తాండూరుకు బయలు దేరి వెళ్తారు. అదేరోజు రాత్రికి తిరిగి రాజధానికి చేరుకుంటారు.

ఖమ్మంజిల్లా పరిషత్ స్థాయి సంఘసమావేశం

(ఆంధ్రభూమి విలేకరి)

ఖమ్మం, సెప్టెంబర్ 5

ఖమ్మంజిల్లా పరిషత్ మొదటిస్థాయి సంఘ సమావేశం కలెక్టర్ శ్రీ పి. ఎస్. కృష్ణన్ అధ్యక్షతన ఇటీవల జరిగింది. జిల్లాలో ఆహార పరిస్థితిని సమావేశం సమీక్షించింది.

రెవెన్యూబోర్డు కోటాయించిన నిధులను రైతులకు రుణ సహాయంగా అందజేయాలని పరిషత్ చైర్మన్ గ్రెట్టాన్న్ సమావేశం ఆమోదించింది.

శాంతి వనం అభివృద్ధి సంఘం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5

స్వర్గీయ ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి స్మారక శాంతి వనం అభివృద్ధి, నిర్వహణకుగాను వసతులు నిర్మాణాలు నగరాభివృద్ధి కేంద్ర మంత్రిత్వ శాఖ, ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ అధ్యక్షత కింద ఒక సంఘం ఏర్పాటు చేసింది.

వసతులు నిర్మాణాలు, నగరాభివృద్ధి కేంద్రశాఖ మంత్రి శ్రీ మెహర్ చంద్ ఖన్నా, రాజ్యసభ సభ్యుడు శ్రీ ఐ. కె. గుజ్రాల్, శ్రీ రాధారామన్, చీఫ్ ఎడ్మినిస్ట్రేటర్, పంజాబ్ ప్రభుత్వ కార్యదర్శి, రాజధాని నగర ప్రాంతపు డాక్టర్ ఎం. ఎస్. రంధావా, పూసాలో వ్యవసాయ పరిశోధన సంస్థ డైరెక్టర్ డాక్టర్ బి. పి. పాల్ డెహ్రాడూన్‌లో అటవీ పరిశోధన సంస్థలో అడవులకు సంబంధించిన విద్య డైరెక్టర్ శ్రీ ఆర్. ఎస్. కౌషిక్, ప్రభుత్వులు ఈ సంఘంలో సభ్యులు. కేంద్ర మంత్రి మండలి కార్యదర్శి, ఢిల్లీ చీఫ్ కమిషనర్, వసతులు, నిర్మాణాలు, నగరాభివృద్ధి కేంద్ర మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి వీరు కూడా ఈ సంఘంలో సభ్యులుగా వుంటారు వసతులు, నిర్మాణాలు, నగరాభివృద్ధి కేంద్ర మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఆర్. ఎఫ్. సాపర్, ఈ సంఘానికి కార్యదర్శిగా పని చేస్తారు.

ఇరిగేషన్ సౌకర్యాల అభివృద్ధి మార్గాల సూచనకు కమిషన్

ప్రణాళికా సంఘకమిటి సిఫార్సు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 (పి. టి. ఐ)

ఇరిగేషన్ సౌకర్యాల సహాయంతో వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధి పరచడానికి అనుసరించవలసిన విధానాన్ని సూచించే నిమిత్తం ఇరిగేషన్ కమిషన్ పేరిట ఒక ఉన్నత స్థాయి సంఘాన్ని ఏర్పాటుచేయాలని ప్లానింగ్ కమిషన్‌లోని ప్రాజెక్టు నిర్వహణా వ్యవహారాల సంఘం సిఫార్సుచేసింది.

పార్లమెంటు సభ్యుడు శ్రీ తిరుమల రావు వాయశ్రాయ ఒ బ్రహ్మదం రాష్ట్రాలవారిగా జరిపిన పరిశీలనలను ఆధారంగా తెలుపుతూ రైతులలోని చిన్న సిటి వనరు పొదుపులపై ఆ కమిటి ఇటీవల నివేదిక జరిపింది.

ఎంత మేరకు వనరులు ఉన్నాయనే విషయాన్ని గురించి. ఉన్న వనరులను సత్వరగతిని ఏ విధంగా వినియోగించుకోవాలనే దానిని గురించి పథకాలు ఎక్కడ చేపట్టాలనే దానిని గురించి ఆ కమిషన్ పరిశీలన జరుపుతుంది అంతేకాక వ్యవసాయార్థిక, నిర్వహణ ఆర్థిక అంశాలకు సంబంధించిన విషయాలను కూడా అది పరిశీలిస్తుంది.

ఇరిగేషన్ సౌకర్యాలలో వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి పరచడంలో అసంఖ్యాకంగా సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, 60 సంవత్సరాల క్రితం రూపొందించిన విధానాన్నే నేడు అనుసరిస్తున్నారని అందువల్ల దానిని సవరించడం అవసరమని. ప్లానింగ్ కమిషన్‌కు చెందిన కమిటి పేర్కొన్నది.

రొడీషియా సమస్యపై బ్రిటిష్ గయానా ప్రధాని హెచ్చరిక

జార్జిటౌన్, సెప్టెంబర్ 4 (పిటిఐ)

వచ్చే మంగళవారం వాడు కామన్వెల్త్ దేశాలు బ్రిటన్‌తో రొడీషియా సమస్యను గూర్చి చర్చించే టప్పుడు కామన్వెల్త్ సమగ్రత మరుగదేయబడుతుందని బ్రిటిష్ గయానా ప్రధాని బర్నహామ్ ఇక్కడ అన్నారు.

కామన్వెల్త్ దేశాలసభకు హాజరు కావడానికై లండన్‌కు బయలుదేరి వెళ్ళే ముందుగా విలేకరులతో మాటాడుతూ బర్నహామ్ పైవిధంగా అన్నారు. సమస్యా పరిష్కారానికి బలప్రయోగంచేసేందుకు బ్రిటన్ సిద్ధంగా లేనిపక్షంలో సమస్యను ఐక్యరాజ్య సమితికి అప్పగించాలని ఆయన అన్నారు.

అతుల్యఘోష్‌పై పరిశీలన తీర్మానానికి అనుమతి నిరాకరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 (పి టి ఐ)

శ్రీ అతుల్యఘోష్‌పై శ్రీమతి రేణుచక్రవర్తి తదితరులు ప్రతిపాదించదలచిన హక్కుల తీర్మానానికి స్పీకర్ హుకుమ్‌సింగ్ అనుమతి నిరాకరించారు.

శ్రీ అతుల్యఘోష్ సభను కాపాడాలని తప్పుడోవపట్టించాడానికాగాని, అసద్దం చెప్పాడనడానికాగాని తనవద్ద ఎట్టి ఆధారమూ లేదని స్పీకర్ అన్నారు.

మోహిత్ చౌదరి తన తప్పులను ఒప్పుకుంటూ పోలీసులకు ఇచ్చిన వాఙ్మూలం ప్రతిని ప్రచురించాలని తనకు సూచించడం జరిగిందని అట్టి ప్రతి తనకు లభించలేదని శ్రీ హుకుమ్‌సింగ్ అన్నారు. అంతేగాక ఒక ముద్దాయి పోలీసులకు ఇచ్చిన వాఙ్మూలాన్ని ఆధారం చేసుకుని సభ్యుని ప్రకటనలో నిజానిజాలను తేల్చి జూడటం మంచిదికాదని కూడా ఆయన అన్నారు.

సభ్యుని శ్రీ అతుల్య ఘోష్ ప్రకటనపై తాను సమర్పించి ఉంటాడని స్పీకర్ స్పష్టం చేసారు ఒక ముద్దాయి ఇతరులను కూడా తన పేరంతో సంబంధం కల్పిస్తూ చేసిన ప్రకటనను ఒక సభ్యుడు శ్రీ (ఘోష్) సభా హక్కులను భంగం కలిగించారని నిర్ధారించలేమని సభ్యుడు కావాలని పొరపాటు చెప్పాడనడానికి అట్టి ప్రకటనల ఆధారం చాలదని స్పీకర్ వివరించారు.

శ్రీ అతుల్యఘోష్ కావాలని అబద్ధం చెప్పి సభను తప్పుత్రోవపట్టించాడానికాగా అన్న విషయాన్నే తాను పరిశీలించవలసిఉన్నదని స్పీకర్ అన్నారు. శ్రీమతి రేణు చక్రవర్తి చెప్పిన ఇతరవిషయాలు విశేషమైనవని స్పీకర్ అన్నారు శ్రీ ఘోష్ అబద్ధం చెప్పాడనడానికి తన వద్ద ఎట్టి ఆధారాలులవని మరొకసారి కాగాని, సునీల్ దాసను పోలీసులు అధికారులు తప్పించడానికి అతుల్యఘోష్ ప్రయత్నించడానికి తగిన ఆధారాలను తనకు అందజేయలేదని స్పీకర్ అన్నారు

కార్మికులమధ్య ఘర్షణ ఫలితంగా 21 మందికి గాయాలు

వారణాసి, సెప్టెంబర్ 5 (పి. టి. ఐ)

కాడోలీవద్ద ఒక ఫ్యాక్టరీలో రెండు వర్గాల కార్మికులమధ్య ఘర్షణ జరిగిన ఫలితంగా 21 మంది తుపాకి కాల్పుల గాయాలు తగిలాయి.

సైబీరియా సరిహద్దు పొడవునా చైనా సేనల మోహరింపు

బెర్లిన్, సెప్టెంబర్ 5 ఎఫెన్

సోవియట్ తూర్పు సైబీరియా సరిహద్దు ప్రాంతంలో అమూర్ నది పొడవునా సోవియట్ ప్రాంతానికి అభిముఖంగా చైనా తన సైన్యాన్ని మోహరించింది. రష్యన్ కదలికలను జాగ్రత్తగా గమనిస్తుండాలని చైనా ప్రభుత్వం సైనికులకు ఆదేశాలిచ్చింది.

ముడిరబ్బరుదిగుమతులు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4

సుమారు ఐదు కోట్ల రూపాయలు ఖరీదుచేసే ముడి రబ్బరును అంటే సుమారు 15 వేల టన్నుల ముడి రబ్బరును దేశంలో వెంటనే దిగుమతి చేసుకోటానికి అనుమతించాలని, భారత ప్రభుత్వంనిర్ణయించిందిదిసెంబరుతో సగభాగం 1966-67 మొదటి ఆరు నెలలలోనూ దిగుమతి చేసుకోటానికి అనుమతించాలని కూడా భారత ప్రభుత్వం నిర్ణయించింది

ఇందుకుగాను ఎగుమతుల దిగుమతుల చీఫ్ కంట్రోలర్, టైర్లు తయారుచేసే సంస్థలకు వెంటనే లైసెన్సులు మంజూరు చేస్తున్నారు.

కాజీపేట పాఠశాల మూసివేత

విద్యార్థుల సమ్మె కారణంగా ప్రిన్సిపాల్ చర్య

(ఆంధ్రభూమి విలేఖరి)

వరంగల్, సెప్టెంబర్ 5

విద్యార్థులలో క్రమశిక్షణ లోపించడం వల్ల పాఠశాలను నిరవధికంగా మూసివేసామని కాజీపేట సెంట్ గ్రేగరియల్ హైస్కూలు ప్రిన్సిపాల్ విలేఖరులకు చెప్పారు. పాఠశాల హాస్టల్‌ను కూడా మూసివేసినట్లు ఆయన చెప్పారు.

లోకల్ బోర్డింగ్ (హాస్టల్) లోని ఒక విద్యార్థినిపై ఇన్‌చార్జిగా ఉన్న 'బదర్' కొన్నిగంటాపాఠశాల విద్యార్థులు శుక్రవారం శనివారం సమ్మె చేసారు 'బ్రదర్'ను వెంటనే బదిలీ చేయాలని విద్యార్థులు పట్టు పట్టారు.

డిగాల్ పర్యటనపై ఢిల్లీ శిఖరాగ్రసభ చర్చ

కైరో, సెప్టెంబర్ 5 (రాయిటర్)

అక్టోబర్ 21వ తేదీన ఢిల్లీలో జరిగే సమావేశంలో ప్రెసిడెంట్ డిగాల్ మాస్కో అఫిషియల్ దూర ప్రాచ్యదేశాల పర్యటనమగూర్చి ప్రధాని ఇందిర, ప్రెసిడెంట్ జాన్సన్, ప్రెసిడెంట్ టిటో చర్చించగలరని తెలుస్తున్నదని "అల్ అహ్రామ్ పత్రిక ప్రచురించినది

టాటో సైనిక కూటమిట్ల డిగాల్ పైఖరి అలీన రాజ్యాలపై దాని ప్రభావం, వియత్నామ్, సమస్య ఇండోనేషియాలో పరిణామాలు అన్నారాష్ట్ర సమితి ఆధ్వర్యంలో జరిగే రెండవ జాతి జ్యోతిర్వృద్ధి మహోత్సవ మొదలైన అంశాలను గూర్చి కూడా సమావేశంలో చర్చిస్తారు.

పదరాస్ హైకోర్టుజడ్జి నియామకంపై పిటిషన్ సుప్రీంకోర్టులో త్రోసివేత

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5 (పి. టి. ఐ)

మదరాస్ హైకోర్టుయాయమూర్తిగా శ్రీ వి. అళగిరిస్వామి నియామకాన్ని సవాలు చేస్తూ మదరాస్ బార్ ఎసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ వి. శ్రీ రామ్ పెట్టుకున్న పిటిషన్‌ను సుప్రీంకోర్టు త్రోసిపుచ్చింది.

ఆగ్నేయాసియా దేశాల మధ్య ఇతోధికంగా సహకారం

ప్రధానికి ఇండోనేషియా విదేశాంగమంత్రి సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 పిటిఐ

ఆగ్నేయాసియా దేశాల మధ్య ప్రాంతీయ స్థాయిలో ఆర్థిక, సాంస్కృతిక రంగాలలో పరస్పర సహకారం అవసరమని ఇండోనేషియా విదేశాంగమంత్రి డాక్టర్ సుబందారియో వెడు ప్రధాని ఇందిరా గాంధీతో చర్చల సందర్భంలో మాటాడారు.

సుమారు 45 నిముషాలపేపు ఉభయ వాయకుల మధ్య సమాలోచనలు సాగాయి. స్పష్టంగా స్నేహపూర్వకంగా చర్చలు సాగాయనిపరిశీలకులు వ్యాఖ్యానించారు. ఉభయదేశాల మధ్య సన్నిహిత సంబంధాలకు చర్యలు ప్రాతిపదికగా అగలిగాయని వారన్నారు.

గోవధ నిషేధానికై పార్లమెంటు వద్ద ప్రదర్శన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 (పి టి ఐ)

గోవధను నిషేధించాలని నినాదాలు చేస్తూ స్త్రీలు పిల్లలతోసహా మూడువేల మంది నేడు పార్లమెంటు భవనం వద్ద ప్రచండమైన ప్రదర్శన జరిపారు.

మతసంస్థల నాయకులు సాధువులు కూడా ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు.

భజన గీతాలు పాడుతూ శంఖాలు పూరిస్తూ డప్పులుకొడుతూ కాషాయ దుస్తులు ధరించి పార్లమెంటు భవనం ముందు ఆ ప్రదర్శకులు ఊరేగింపుగా వచ్చారు. ఆ ఊరేగింపు మూడు మైళ్ళ పొడవుగా ఉన్న ఆ ఊరేగింపులోని వారు పసుపురంగు, కాషాయరంగు జెండాలను ధరించారు.

జనసంఘ్, ఆర్యసమాజ్, హిందూ మహాసభ, జామ్‌దారీకిఖుల్లు, జైనులు తదితర హిందుమతస్థులసహాయ సహకారాలతో సర్వతన ధర్మసభ ఈ ప్రదర్శనను నిర్వహించింది.

స్వామిగణేశానంద్, శ్రీ ప్రభుదత్త బ్రహ్మచారి, స్వామి పూర్ణానంద, స్వామి, దర్శనానంద ఈ ఊరేగింపునకు ముందునడిచారు.

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ మెంబరు నోటీసు

ఈ దిగువ పేర్కొనబడిన 1966 సెప్టెంబరు 16 లేదా అంతకు ముందు దిగువ సంతకం చేసిన వారిచే కౌంసిలరు స్వీకరించబడును

1. లెటర్ బాక్సు
2. సాండల్స్
3. పీక్ బాక్స్
4. టెలి టెలులు
5. హ్యాండ్

కౌంసిలరుగా పాటు 5-00 రూపాయల చొప్పున డబ్బు ఇమ్మనట్టి పత్రాలను అతిపరచి ఉండవలెను. ధరావతు మొత్తాన్ని బ్యాంకు గట్టి హైదరాబాద్ సెంట్రల్ బ్యాంక్‌లో హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ "బాడ్ మునిసిపల్ సంస్థ" లాకాలో కమిషనర్ పేరు జమకట్టవలెను. ఇతర వివరాలు ఆఫీసున్న చోట కౌంసిలర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం నందు తెలుసుకోనవచ్చును

బి. ఆర్. కపూర్
డిప్యూటీ కమిషనర్

అంజలి

అవరల్ బజార్, నిజాంగంజ్ రోడ్
ఫోన్: నెం. 74315
ప్రతిరోజు ఉ॥ 10-30కు

ఆకాశ రామన్న

కారాగణం: కాంతారావు, రాజశ్రీ, రాజశ్రీ, ఎల్. విజయలక్ష్మి
రేట్లు: 50 పైసలు రు. 1, 1-40 1-80
తదుపరి చిత్రం: అనగనగా ఒకరాజు

పేరు మార్పు

మహబూబ్‌నగర్ జిల్లా కొలాపూర్ తాలూకా పెద్ద కొత్తపల్లి పోలీసు స్టేషన్ ప్రాంతంలోని నారాయణపల్లి గ్రామంలో నివసిస్తూ విద్యార్థులలో టీచరుగా ఉద్యోగం చేస్తున్న నేను, నా పేరు తి. హనుమంతు తండ్రి పేరు తి. ఎల్లప్ప వయస్సు 22 సంవత్సరాలు, నా ప్రస్తుత నామాన్ని వి. హనుమంతశర్మగా మార్చుకొనదలచినానని ఇందు మూలముగా ప్రజలందరికీ తెలియజేస్తున్నాను.

(R-3863)

నేడే చూడండి!



రీగల్ -హైదరాబాద్‌లో
రోజు 2 ఆటలు: 8-50 9-30 గం.

ఆకాశవాణి

బుధవారం 7-9-1966

హైదరాబాద్-ఎ

406.4 మీ (740 కిలోహెర్జ్)

ఉ॥6-00 వందేమాతరం, కార్యక్రమ వివరణ 6-10 భక్తిరంజని 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 6-50 సూక్తి ముక్తావళి బజారు ధరలు 7-00 తెలుగులో వార్తలు 7-40 చేక్ లాల్ పాపాలో 7-16 కె. ఎమ్. బ్యాగ్ తుమ్రీ 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 రమేష్ ప్రేమ్; విశ్వ 9-00 భావసారణమూర్తినపరిపాలనా పి మా॥ 11-45 ఉన్నత పాఠశాలలకు ఉర్దూ 12-05 ప్రసార సమాప్తి. 12-30 కార్మికుల కార్యక్రమము విజయవాడనుండి రిలే 1-00 మహిళా సమాజం శ్రీల కార్యక్రమము 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 చిత్రీ పత్రి పి 1-50 తెలుగులో వార్తలు 2-00 భావసారణ మూర్తన, 2-10 ఉర్దూలో వార్తలు 2-20 కన్నడపాటలు 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-30 సాయిత్ర ప్రకటనలు 6-35 లలిత సంగీతం 6-50 పద్యపఠనం 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ (హైదరాబాద్, కడపలు మాత్రమే) 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 ముఖ్య ప్రకటనలు, విశ్రామ సంగీతం 6-30 వ్యావసాయిక విషయాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 దిక్కు 7-30 భారత దర్శనం 7-45 శాలచిత్రం: మనకర్తవ్యం ప్రసంగం 7-55 విశ్రామసంగీతం 8-00 నాటిక (విజయవాడనుండి రిలే) 8-30 ప్రాచీన సంగీతం 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-45 కె. ఎమ్. బ్యాగ్ 10-00 సినిరస 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 హిందీలో వార్తలు 10-40 భావసారణ మూర్తన, అనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

కడప

333.3 మీ (900 కిలోహెర్జ్)

శనివారములు మాత్రము

సా॥6-30 నుండి రా॥ 10-40 వరకు

సా॥ 6-30 నుండి రా॥ 11-10 వరకు

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోహెర్జ్)

సా॥ 6-30 నుండి రా॥ 10-40 వరకు

89.42 మీ (3355 కిలోహెర్జ్) (హైదరాబాద్ మాత్రమే)

ఉ॥5-00 హైదరాబాద్ ఎవరెలె 7-45 ప్రసార సమాప్తి.

62.05 (4800 కిలోహెర్జ్)

ఉ॥-00 హైదరాబాద్ ఎవరెలె 9-00 భావసారణ మూర్తన, ప్రసారసమాప్తి.

42.02 మీ (7140 కిలోహెర్జ్) (హైదరాబాద్ మాత్రమే)

మ॥ 11-45 నిలయ విద్యాసమీక్ష: గాత్రం 12-30 హైదరాబాద్ ఎవరెలె 2-10 నిలయ విద్యాసమీక్ష: గాత్రం 2-20 హైదరాబాద్ ఎవరెలె 2-30 సమాప్తి

62.50 మీ (4800 కిలోహెర్జ్)

సా॥ 5-30 హైదరాబాద్ ఎవరెలె 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ ఎవరెలె 9-30 విశ్రామసంగీతం (ధ్వనిముద్రిత రిలే) 9-30 హైదరాబాద్ ఎవరెలె 9-45 చేక్ లాల్ పాపాలో: భావద్వారం 10-30 హైదరాబాద్ ఎవరెలె 10-40 భావసారణమూర్తన, అనగణమన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోహెర్జ్)

ఉ॥ 6-00 వందేమాతరం, భక్తి దయం ప్రసార విశేషాలు 6-10 భక్తిరంజని, (హైదరాబాద్ నుండి రిలే) 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 సూక్తి ముక్తావళి (హైదరాబాద్ నుండి రిలే 6-50 బజారు ధరలు 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ ఎవరెలె 7-45 హిందీ వార్తలు 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 హైదరాబాద్ ఎవరెలె 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-45 ఉన్నత పాఠశాలలకు 12-05 లలిత సంగీతం కె. ఎస్. వీర రాఘవన్ 12-30 కార్మికుల కార్యక్రమము రంగస్థల సంగీతం 1-00 మహిళా సమాజం (హైదరాబాదునుండి రిలే) 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 భావసారణ మూర్తన, ప్రసార సమాప్తి.

సా॥ 5-30 సాయిత్ర ప్రకటనలు 5-35 లలిత సంగీతం, పద్యపఠనం (హైదరాబాద్ నుండి రిలే 6-00 అంగ్లములో వార్తలు 6-05 వాద్యబృందం 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 ముఖ్య ప్రకటనలు. విశ్రామసంగీతం 6-30 పంట సమస్యలు. 7-00 తెలుగులో వార్తలు 7-15 దిక్కు (హైదరాబాదునుండి రిలే 7-30 జాతీయ ఐక్యమత్య సాధనాలు ప్రసంగం 7-40 ఈమాసపు పాట 7-45 లలిత సంగీతం 8-00 కథమదు నాటిక 8-30 చిత్రతరంగిణి ఫిల్మ్ సంగీతం 9-00 ఆంగ్లములో వార్తలు 9-20 విశ్రామ సంగీతం 9-30 దిక్కు (హైదరాబాద్ నుండి రిలే 9-45 అమృత సంగీతం వి. దొరస్వామి అయంగార్ వీణ 10-00 ఆంగ్లములో వార్తలు 10-35 అనగణమన, ప్రసార సమాప్తి.

ప్రతిపక్ష సభ్యులను సి.ఐ.డి.లు వెన్నాడుతున్నారనేఆరోపణ నిజంకాదని నందా వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 (యు.ఎన్.ఐ)

పార్లమెంటు సభ్యులను, వారిని చూడవచ్చిన వారిని వేధిస్తున్నారని ఇంటెలిజెన్స్ సంస్థల మధ్యలో వింటున్నారనితమను వెన్నాడుతున్నారని కొంతమంది ప్రతిపక్ష సభ్యులు చేసిన ఆరోపణలను దేశీయ వ్యవహారాల మంత్రి శ్రీ నందా నేడు లోక్‌సభలో ఖండించారు. ఈ ఆరోపణలో సమాత్రం నిజంలేదని పూర్తిగా తప్పు అని శ్రీ నందా అన్నారు.

ఈ అంశంపై సుమారు 40 నిముషాల సేపు జరిగిన చర్చలో శ్రీ నందా సమాధానం చెబుతూ సభ్యులు తమ పార్లమెంటరీ బాధ్యతలను నిర్వహించడంలో అడ్డువచ్చే ఎట్టి దర్యాప్తు గైకొనలేదని అన్నిటికన్నా దేశభద్రత ముఖ్యమని శ్రీ నందా అన్నారు.

దేశ పరిశోధన శాఖ ఉద్యోగులను తన ఇంటి వద్ద నిఘా ఏర్పాటు చేశారంటూ స్పీకర్‌కు శ్రీ ఎ. కె. గోపాలన్ రాసిన లేఖకు సమాధానం చెబుతూ ప్రత్యేకించి దీనిని గూర్చి తాను తనిఖీ చేశానని, స్వయంగా కాలుగుపార్లు శ్రీ గోపాలన్ ఇంటికి వెళ్ళానని, తనకు అటువంటి దేమి కనపించలేదని శ్రీ నందా సమాధానం చెప్పారు.

ఇద్దరు సభ్యులు- శ్రీ నందా, శ్రీ గోపాలన్ చేసిన ప్రకటనలు పరస్పర విరుద్ధంగా ఉన్నాయని. ఇందులో ఏ ఒకరి ప్రకటనలో తప్పు అయి ఉండాలని అందువల్ల యీ సమస్యను హక్కుల సంఘానికి నివేదించాలని శ్రీ పాచ్. ఎన్. ముఖర్జీ అన్నారు.

తమ భార్యల నుండి వచ్చిన ఉత్తరాలను కూడా పోస్టాఫీసులలో వెన్నాడుతున్నారని శ్రీ హేమ్ బారువా, శ్రీ ఎన్. జి. రంగా ఫిర్యాదు చేసారు.

తంతితపాలాశాఖ చట్టాన్ని అనుసరించి దేశ భద్రతదృష్ట్యా ఉత్తరాలను దదవడానికి అవసరమైతే తెరిచియే చేయడానికి కేంద్ర ప్రభుత్వానికి అధికారం ఉన్నదని శ్రీ నందా చెప్పారు.

ఉత్తరాలు సెన్సార్ చేయడానికై రక్షణ నిబంధనల క్రింద ప్రత్యేక ఉత్తర్వులేవి జారీ చేయలేదని శ్రీ నందా చెప్పారు.

శ్రీ నందా సమాధానం తనకు అసంతృప్తి కలిగిస్తున్నదని తన ఇంటివద్ద నిఘాపెట్టాలని చేసిన సి. ఐ. డి. వ్యక్తులను తర్వలిమలు. పార్లమెంటు సభ్యులు పెక్కుమంది చూశారని శ్రీ గోపాలన్ అన్నారు.

సభ్యుని ప్రాధాన్యతను గుర్తించి తాను స్వయంగా వాలుగుపార్లు ఆయన (శ్రీ గోపాలన్) ఇంటికి వెళ్ళి తనిఖీ చేశానని, సి. ఐ. డి వ్యక్తులు తనకు కనిపించలేదని శ్రీ నందా చెప్పారు.

ఈ అంశంపై ఇంకా తరువాత జరిగిన చర్చలో పశ్చిమ బెంగాల్ పేపు గలభా చేలరేగింది పలువురు సభ్యులుపాయింట్ ఆఫ్ ఆర్డర్లు లేవదీశారు? ఈ సమస్యను హక్కుల సంఘం పరిశీలనకు పంపాలని శ్రీ ముఖర్జీ పట్టుపట్టారు. దేశభద్రత పేరిట సభ్యులమధ్య భేదం చూపుతున్నార